తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

తీన్మార్
నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 261 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 30 డిసెంబర్ 2023 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# ఇంధన ధరల తగ్గింపునకు నిర్ణయం

## కసరత్తు ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం



**పెట్రోలియం సంస్థలతో చర్చలు ప్రారంభం**

**పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుపై కనీసం రూ.8 నుంచి రూ.10 వరకు తగ్గే అవకాశం**

హైదరాబాద్, డిసెంబర్ 29 (తీన్మార్ న్యూస్): దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇంధన ధరలను భారీగా తగ్గించాలని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం యోచనకు వచ్చినట్లు సమాచారం. ధరల తగ్గింపుకు సంబంధించి పెట్రోలియం సంస్థలతో ప్రభుత్వం చర్చలు జరుపుతోందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించా యి. పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుపై కనీసం రూ.8 నుంచి రూ.10 వరకు తగ్గే అవకాశం

మిగతా 2 లో



2 లో..

### మెరుగైన సేవల కోసం టిఎస్ఆర్టీసీలో 1050 కొత్త బస్సులు

టిఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్



# కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇంజనీర్ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్

## ఇరిగేషన్ అధికారులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 29 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇరిగేషన్ ఇంజనీర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ సమక్షంలోనే ఇంజనీర్లు అన్ని వివరాలు తెలిపారు. ఇరిగేషన్ అధికారులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్ అయ్యారు. వారు మాట్లాడుతూ.. ఆలోచన లేని పని చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మొదటి నుంచి అనుమానాలే ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు తుగ్లక్ ఒక ప్రాజెక్టు. గ్రావిటితో పూర్తి అయ్యే ప్రాజెక్టుకు బదులు నదిలో 3 ప్రాజెక్టుల కట్టడం తుగ్లక్ చర్య. కేసీఆర్ బంధువు కోసమే టెండర్ లేకుండా పనులు ఇచ్చారన్నారు. ఇలాంటి ప్రాజెక్టులు కట్టేటప్పుడు సాధ్యం కాదని చెప్పాలి, లేదంటే లీవ్ పెట్టి వెళ్లాలంటూ ఫైర్ అయ్యారు.

**పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ లో ముఖ్యమైన అంశాలు**

- మేడిగడ్డ బ్యారేజ్ 1.25 మీటర్ల మేర కుంగింది.
- క్రాక్ వెడల్పు 150 ఎంఎం టు 250 మధ్యలో ఉంది.
- నిన్నటి నుంచి ప్రైవేట్ ఏజెన్సీ సర్వే ప్రారంభమైంది.
- 10 నుంచి 12 రోజులు సమయం పడుతుంది.
- 3 కొత్త గేట్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.
- గేట్లను బ్లాస్టింగ్ చేయడం సాధ్యం కాదు. కటింగ్ చేయాల్సి ఉంటుంది.
- మేడిగడ్డ నుంచి 7 లింక్స్ ద్వారా నీరు ఎత్తిపోతలు.
- పాత ఆయకట్టుతో పాటు కొత్తగా 19.63 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వడానికి ప్రణాళికలు.
- 240 టీఎంసీలకు సీడబ్ల్యూసీ నుంచి అనుమతి వచ్చింది.
- సాగునీరు, తాగు నీరు, పరిశ్రమల కోసం లిఫ్ట్ నీరు గోదావరిపై మూడు బ్యారేజీలు కట్టాం.
- 6 చీఫ్ ఇంజనీర్లు పని చేశారు
- 8,450 మెగా వాట్స్ పవర్ అవసరం 3 టీఎంసీ లిఫ్టింగ్ కోసం
- మొత్తం 93,872 కోట్ల ఖర్చు కాళేశ్వరం ప్రాజెక్ట్ మూడు టీఎంసీలకు
- 97 వేల ఎకరాల భూసేకరణ చేశాం
- నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు వచ్చి పరిశీలించారు.
- కుంగిన పియర్స్ మూడు.. అందులో ఒకటి 1.25 మీటర్లు కుంగింది.
- గేట్లు కూడా డ్యామేజ్ జరిగి వాడే పరిస్థితి లేదు.
- ప్రైవేట్ సంస్థలు పరిశీలిస్తున్నారు, రెండు వారాల్లో రిపోర్ట్ ఇస్తాం.



### కౌన్ బనేగా కరోడ్‌పతిలో సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశ్న

సమాధానం చెప్పలేకపోయిన యువతి

.. వివరాలు 2లో



2 లో..

### క్రైమ్ రేట్ వార్షిక నివేదికను విడుదల

గత ఏడాదితో పోలిస్తే 8.97 శాతం పెరిగిన క్రైమ్ రేట్

తెలంగాణా డీజీపీ రవి గుప్తా



### కాంగ్రెస్, సీపీఐ మధ్య విభేదాలపై స్పందించిన సీపీఐ జాతీయ కార్యదర్శి

రెండు పార్టీలు విడిపోతాయనే ప్రచారం పై నారాయణ ఫైర్



2లో..

### నేటి నుండి జనవరి 6 వరకు స్టాఫ్ నర్స్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్

ప్రకటన విడుదల చేసిన మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు

### త్వరలో రానున్న దాచిన ల్యాండ్ క్రూజర్ కార్లు

రాష్ట్రానికి రప్పించేందుకు అధికారులు ఏర్పాట్లు



2లో..




### పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్

జనవరి 3 నుంచి సన్నాహక సమావేశాలు

.. వివరాలు 2లో

# ఇంధన ధరల తగ్గింపుకు నిర్ణయం

మొదటి పేజీ తరువాయి



ఉందని అంచనా వేస్తున్నాయి. ఈ నెలాఖరులోపే ఇది అమలులోకి రావొచ్చని చెప్పకనే చెబుతు న్నాయి. వచ్చే ఏడాది 2024 ఆరంభానికి అటు ఇటు గా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్రం ఈ చర్యలు తీసుకుంటు న్నట్లు సమాచారం. ఈ మేరకు సామాన్యులకు ఉపశమనం కలిగించడానికి చమురు మార్కె టింగ్ కంపెనీలతో చర్చలు జరుగు తున్నాయి. ధరల తగ్గింపు యొక్క భారాన్ని ప్రభుత్వం, ఓఎమ్‌సీలు సమానంగా భరించాలనే ప్రతిపాద న పరిశీలనలో ఉంది. కేంద్రం లీటరుకు రూ.10 వరకు అధిక ధరను తగ్గించే అవకాశం ఉంది. ఇంధన ధరల తగ్గింపు నవంబర్‌లో మూడు నెలల గరిష్ట స్థాయి 5.55%కి పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణాన్ని కూడా తగ్గిస్తుంది. ఇదే విషయమై పెట్రోలియం మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇటీవల చర్చలు జరిపాయి. దీనికి సంబంధించి ప్రధాన మంత్రి కార్యాలయానికి రిపోర్ట్‌ను సమర్పించాయి.
ఇంధన ధరలపై ఈ రెండు మంత్రిత్వ శాఖలు ప్రతి పదిహేను రోజులకు ఒకసారి చర్చలు జరుపుతాయి. ముడి చమురు ధరలు గత మూడు నెలలుగా బ్యారెల్‌కు 70–80 డాలర్ల శ్రేణిలో ఉన్నందున ఇంధన ధరల తగ్గింపుకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా ఉందని వర్గాలు తెలిపాయి. నవంబర్ 2021, మే 2022లో రెండు విడతలుగా కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు పెట్రోల్‌పై లీటరుకు రూ. 13, డీజిల్‌పై లీటరుకు రూ. 16 చొప్పున తగ్గించింది. ఎక్సైజ్ తగ్గింపులు పూర్తిగా వినియోగదారులకు అందించబడ్డాయి. ఫలితంగా రిటైల్ ధరలు తగ్గాయి.

## మెరుగైన సేవల కోసం టిఎస్ఆర్టీసీలో 1050 కొత్త బస్సులు

హైదరాబాద్, డిసెంబర్ 29 (తీన్మార్ న్యూస్): ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా కొత్త బస్సులు కొనుగోలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. రూ.400 కోట్లతో అధునాతనమైన 1,050 కొత్త డీజిల్ బస్సులను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సంస్థ కొనుగోలు చేయాలనుకొనే వాటిలో 400 ఎక్స్‌ప్రెస్, 512 పల్లె వెలుగు, 92 లహరీ స్లీపర్ కమ్ సీటర్, 56 ఏసీ రాజధాని బస్సులు ఉన్నాయని వివరించారు. వీటికి తోడు హైదరాబాద్ నగరంలో 540, తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో 500 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. విడతల వారీగా 2024 మార్చి నాటికి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రణాళిక రూపొందించినట్లు సజ్జనార్ వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం స్కీమ్‌లో భాగంగా రద్దీ పెరగడంతో కొత్త బస్సులను వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నారు. అత్యాధునిక హంగులతో కూడిన 80 కొత్త బస్సులు శనివారం నుంచి వినియోగంలోకి వస్తాయి. వాటిలో 30 ఎక్స్‌ప్రెస్, 30 రాజధాని ఏసీ, 20 లహరీ స్లీపర్ కమ్ సీటర్ (నాన్ ఏసీ) బస్సులు ఉన్నాయి. ఈ కొత్త బస్సులను హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తాం. తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై కొత్త బస్సులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభిస్తారని సజ్జనార్ తెలిపారు.

## పరీక్ష ఫీజు గడువును పెంచుతున్నట్లు ప్రకటించింది

*రూ. 2,500 ఆలస్య రుసుముతో జనవరి 03 వరకు*

హైదరాబాద్, డిసెంబర్ 29 (తీన్మార్ న్యూస్): ఇంటర్ విద్యార్థులకు తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డు గుడ్ న్యూస్ చెప్పింది. పరీక్ష ఫీజు గడువును పెంచుతున్నట్లు ప్రకటించింది. రూ.2,500 ఆలస్య రుసుముతో వచ్చే జనవరి 3వ తేదీ వరకు ఎగ్జామ్ ఫీజు చెల్లింపు గడువును పొడిగించినట్లు వెల్లడించింది. కాగా, ఈ నెల 21తో ఎగ్జామ్ ఫీజు చెల్లింపు గడువు ముగియగా తాజాగా గడువు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ అన్ని కోర్సుల్లో కలిపి 10 లక్షల 59 వేల 233 మంది విద్యార్థులు ఉండగా.. ఇప్పటి వరకు 9 లక్షల 77 వేల 44 మంది విద్యార్థులు ఫీజు చెల్లించారు. మరోవైపు ఇంటర్మీడియెట్ పబ్లిక్ ఎగ్జామ్ టైమ్ టైబుల్‌ను ఇంటర్ బోర్డు వెల్లడించింది. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించిన సంగతి తెలిసిందే.

## క్రైమ్ రేట్ వార్షిక నివేదికను విడుదల

హైదరాబాద్, డిసెంబర్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణా డీజీపీ రవి గుప్తా శుక్రవారం ఉదయం వార్షిక నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని, పోలీసులు, మీడియా సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలు పూర్తి చేశామన్నారు. గత ఏడాదితో పోలిస్తే 8.97 శాతం రాష్ట్ర వ్యాప్తంగా క్రైమ్ రేట్ పెరిగిందని, ఈ ఏడాది 2,13,121 కేసులు నమోదు చేశామన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సైబర్ క్రైమ్ నేరాలు 17. 59 శాతం పెరిగాయన్నారు. ఈ ఏడాది జీరో ఎఫ్ఐఆర్‌లు 1108 నమోదు చేశామని, ఐపీసీ సెక్షన్ కింద 1,38,312 కేసులు నమోదు చేసినట్లు డీజీపీ రవి గుప్తా వెల్లడించారు. 73 రేప్ కేసుల్లో 84 మందికి జీవిత ఖైదీ శిక్షలు పడ్డాయని, ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 1,360 డ్రగ్ కేసులు ఎన్డీపీఎస్ కింద నమోదు చేశామని, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 15.6 శాతం డ్రగ్స్ కేసులు పెరిగాయన్నారు. 2,52,60 కేజీల గంజాయి, 1240 గంజాయి మొక్కలను సీజ్ చేసి 2583 మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కేసులు 1877 నమోదు చేశామని, డ్రగ్స్‌పై తెలంగాణ పోలీస్ కఠినంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వ ఆదేశాలతో డ్రగ్స్ పటిష్ట నిఘా కొనసాగుతోందని డీజీపీ స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణకు యాంటి నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేశామని, 59 డ్రగ్స్ కేసుల్లో 182 మందిని అరెస్ట్ చేశామని డీజీపీ రవిగుప్తా తెలిపారు. 175 మంది రిపీటెడ్ డ్రగ్ ఫెడ్లర్స్‌పై పిడి యాక్ట్ నమోదు చేశామని, 12 మంది ఫారెన్ అఫెండర్స్‌ను అరెస్ట్ చేశామని, 536 మంది డ్రగ్స్ కంజూమర్స్‌కు కౌన్సెలింగ్ ఇచ్చామని డీజీపీ తెలిపారు.

## కాంగ్రెస్, సీపీఐ మధ్య విభేదాలపై స్పందించిన సీపీఐ జాతీయ కార్యదర్శి

హైదరాబాద్, డిసెంబర్ 29 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్, సీపీఐ పార్టీల మధ్య విభేదాలు లేవని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పష్టం చేశారు. సింగరేణి ఎన్నికల తర్వాత రాజకీయంగా కాంగ్రెస్, సీపీఐ మధ్య తగువు వచ్చిందని, ఈ రెండు పార్టీలు విడిపోతాయని కొందరు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఇవాళ ఆయన మీడియాకు ఓ వీడియో విడుదల చేశారు. కార్మికుల ఎన్నికలకు రాజకీయాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దుష్ట సంప్రదాయానికి తెరలేపిందని, కార్మికులను చెడగొట్టారని విమర్శించారు. సింగరేణి ఎన్నికల వేళ కార్మికులను ప్రలోభాలకు గురి చేశారని ఆరోపించారు. సింగరేణి ఎన్నికల్లో బీఆర్ఎస్ అనుబంధ సంఘాన్ని ఓడించామని తెలిపారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ అధికారంలోకి రావడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## త్వరలో రానున్న దాచిన ల్యాండ్ క్రూజర్ కార్లు

హైదరాబాద్, డిసెంబర్ 29 (తీన్మార్ న్యూస్): మళ్లీ అధికారంలోకి వస్తే వాడుకుందామన్న ఆలోచనతో అప్పట్లో సీఎం హోదాలో కేసీఆర్ కొనుగోలు చేసి దాచిపెట్టిన ల్యాండ్ క్రూజర్ కార్లు త్వరలోనే బయటకు రానున్నాయి. విజయవాడలోని వీరపనేనిగూడెం ఇండస్ట్రియల్ పార్క్ లో గల త్రినయన ఇంజనీరింగ్ వర్క్స్ కంపెనీలో ఇవి ఉన్నట్లు సెక్రటేరియెట్ వర్గాల ద్వారా తెలిసింది. త్వరలోనే వీటిని రాష్ట్రానికి రప్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కోటి రూ. 3 కోట్ల విలువైన 22 ల్యాండ్ క్రూజర్లను కేసీఆర్ కొనుగోలు చేసి విజయవాడలో దాచిపెట్టారని బుధవారం మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించిన విషయం తెలిసింది. దీంతో అధికారులు వాటిని బయటకు రప్పించేందుకు చర్యలు చేపట్టారు.

## పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్

హైదరాబాద్, డిసెంబర్ 29 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికలకు భారత్ రాష్ట్ర సమితి సమాయాత్తమవుతున్నది. ఇందులో భాగంగా జనవరి 3 నుంచి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలను నిర్వహించబోతున్నది. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ భవన్ వేదికగా వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, సెక్రెటరీ జనరల్ కే కేశవరావు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డి తదితర కీలక నేతలు సమావేశాలు నిర్వహించనున్నారు. సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్నాయి. తొలి విడతలో జనవరి 3 నుంచి 12 వరకు తెలంగాణ భవన్‌లో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు కొనసాగుతున్నాయి. సంక్రాంతి పండగ నేపథ్యంలో మూడు రోజులు విరామం అనంతరం మళ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. జనవరి 3న ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో సన్నాక సమావేశాలు షురూ అవుతాయి. 4న కరీంనగర్, 5న చేవెళ్ల, 6న పెద్దపల్లి, 7న నిజామాబాద్, 8న జహీరాబాద్, 9న ఖమ్మం, 10న వరంగల్, 11న మహబూబాబాద్, 12న భువనగిరి సమావేశాలు జరుగుతాయి. రెండో విడతలో భాగంగా 16న నల్గొండ , 17న నాగర్ కర్నూల్, 18న మహబూబ్‌నగర్, 19న మెదక్ , 20న మల్కాజ్‌గిరి, 21 సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజవర్గాల సమావేశాలు జరుగనున్నాయి. సమావేశాలకు ఆయా పార్లమెంట్ పరిధిలోని ముఖ్యులందరినీ ఆహ్వానించనున్నారు. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల ఎంపీలు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఇలా కీలక నేతలు సమావేశాలకు హాజరవనున్నారు. తెలంగాణ భవన్‌లో జరిగే ఈ సమావేశాల్లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. మీటింగ్‌కు హాజరయ్యే ముఖ్యనేతల అభిప్రాయాలు తీసుకుని పటిష్టమైన కార్యాచరణను రూపొందించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం స్వల్ప ఓట్ల శాతం తేడాతోనే అనేక సీట్లు చేజారిన నేపథ్యంలో వాటిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జరగబోతున్న ఈ సమీక్షల అనంతరం ప్రజాక్షేత్రంలో ప్రచారపర్వాన్ని బలంగా నిర్వహించేందుకు పార్టీ కసరత్తు చేస్తోంది.

## విజయ్‌కాంత్‌కు కన్నీటి నివాళులు



### ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

చెన్నై,డిసెంబర్ 29 (తీన్మార్ న్యూస్):: మృత్యువుతో పోరాడి ఓడిన కెప్టెన్ విజయ్‌కాంత్‌కు యావత్ తమిళనాడు కన్నీటి నివాళులు అర్పిస్తోంది. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయి. తమిళ నటుడు, డీఎండీకే అధ్యక్షుడు విజయకాంత్ అనారోగ్యం కారణంగా గురువారం తుదిశ్వాస విడిచారు. 71 ఏళ్ల విజయ్‌కాంత్ కొంతకాలంగా అనారోగ్య కారణాలతో ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. కదలలేని పరిస్థితుల్లో ఉన్న కెప్టెన్ లకు ఎప్పుడో దూరం అయ్యారు. ఇక కొన్నాళ్లుగా పార్టీ సమావేశాలకు కూడా దూరంగా ఉంటున్నారు. వీల్ ఛైర్‌కే పరిమితమైన విజయ్ కాంత్ ఆరోగ్య పరిస్థతి మరోసారి విషమించడంతో ఆయనను మంగళవారం చెన్నైలోని మియట్ ఆసుపత్రికి తరలించారు కుటుంబసభ్యులు. ఆయనకు కరోనా పాజిటివ్ రావడంతో వెంటిలేటర్ పై చికిత్స అందించారు. గురువారం ఉదయం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. కెప్టెన్‌గా ఎంతో పేరు తెచ్చుకున్న విజయ్‌కాంత్ 1981లో సినీ రంగ ప్రవేశం చేసి..150కి పైగా చిత్రాల్లో నటించారు. వాటిలో చాలా వరకు హిట్స్ ఉన్నాయి. విజయకాంత్ వందకు పైగా ల్లో నటించినా, గొప్ప రాజకీయ నాయకుడు అయినా.. ఆయన రియల్ హీరో. కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విజయకాంత్ గురువారం ఉదయం కన్నుమూశారు. ఆయన పార్థీవదేహాన్ని తన ఇంటి నుంచి కోయంబేడులోని %ణవీణఖ% ఆఫీస్‌కు తరలించారు కుటుంబసభ్యులు. విజయ్‌కాంత్‌ను చివరిసారిగా చూడటానికి ప్రజలు, ఆయన అభిమానులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. తమ అభిమాన నాయకుడు ఇక లేరని జీర్ణించుకోలేక కన్నీరు మున్నీరు అవుతున్నారు. విజయ్‌కాంత్‌కు తమిళనాడు సీఎం స్టాలిన్ నివాళులు అర్పించారు. విజయ్‌కాంత్ సేవలను కొనియాడారు. ఆయన అంత్యక్రియలను ఇవాళ సాయంత్రం ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తామని తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. ఈరోజు సాయంత్రం 4.45 గంటలకు ఆయన డీఎండీకే పార్టీ కార్యాలయంలో విజయ్ కాంత్ అంత్యక్రియలు జరగనున్నాయి. విజయకాంత్ స్వస్థలం మధురై అయినప్పటికీ, చెన్నైలోని ఆయన పార్టీ కార్యాలయంలో ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు విజయ్‌కాంత్ మరణంపై సంతాపం తెలిపారు.

## కౌన్ బనేగా కరోడ్‌పతిలో సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశ్న

హైదరాబాద్, డిసెంబర్ 29 (తీన్మార్ న్యూస్): బిగ్‌బీ అమితాబ్ బచ్చన్ హోస్ట్‌గా నిర్వహిస్తున్న కౌన్ బనేగా కరోడ్‌పతి (%ఖదీజ%)లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ప్రశ్న అడిగారు. అయితే కార్యక్రమంలో పాల్గొన్న ప్రశ్నకు యువతి సమాధానం చెప్పలేకపోయారు. ఈ నెల 15న ప్రసారమైన కేబీసీ ఎపిసోడ్‌లో రూ.40 వేల ప్రశ్నగా రేవంత్ రెడ్డి ఏ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు? అని పార్టిసిపెంట్‌ను అమితాబ్ ప్రశ్నించారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ అని ఆప్షన్లు ఇచ్చారు. అయితే సమాధానం చెప్పలేకపోయిన యువతి ఆలోచనలో పడిపోయింది. దీంతో లైఫ్‌లైన్ తీసుకున్నది. ఈ సందర్భంగా ప్రేక్షకుల్లో ఎక్కువ మంది తెలంగాణ అని సూచించారు. అది సరైన సమాధానం కావడంతో తదుపరి ప్రశ్నకు అర్హత సాధించారు.

## నేటి నుండి జనవరి 06 వరకు స్టాఫ్ నర్స్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్

హైదరాబాద్, డిసెంబర్ 29 (తీన్మార్ న్యూస్): స్టాఫ్‌నర్స్ ఉద్యోగాల నియామకానికి ఈ నెల 30 నుంచి వచ్చే నెల 6 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నట్టు మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్బీ) తెలిపింది. హైదరాబాద్ బండ్లగూడలోని ఎక్సైజ్ అకాడమీ ప్రాంగణంలో ఈ వెరిఫికేషన్ కొనసాగనున్నదని వెల్లడించింది. ఇందుకు తగి న ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నది. 1 : 1.25 పద్ధతిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేస్తామని స్పష్టంచేసింది. ఈ మేరకు ప్రొవిజినల్ లిస్టును విడుద ల చేశామని, అభ్యర్థులకు సమాచారం కూడా ఇచ్చామని తెలిపింది. అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రాకపోయినా, కావాల్సిన పత్రాల్లో ఏవైనా సమర్పించకపోయినా వారి అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తామని స్పష్టంచేసింది. రాష్ట్రవ్యాప్తంగా 5,204 స్టాఫ్‌నర్స్ పోస్టులకు ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 30న నోటిఫికేషన్ జారీ చేసింది. వైద్యారోగ్య శాఖ మంత్రి దా మోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మరో 1,890 పోస్టులను ప్రభుత్వం జత చేసింది. దీంతో మొత్తం పోస్టులు 7,094కు పెరిగాయి. ఈ నెల 18న ఫలితాలు విడుదల చేసింది.

## పుష్-పుల్ టెక్నాలజీతో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్

న్యూఢిల్లీ,డిసెంబర్ 29 (తీన్మార్ న్యూస్): : అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ పుష్–పుల్ టెక్నాలజీతో రానున్నాయి. ఇందులో వెనకా, ముందు రెండు ఇంజన్‌లు ఉంటాయి. ముందు ఇంజిన్ రైలును లాగినప్పటికీ, వెనుక ఇంజిన్ ఏకకాలంలో రైలును పుష్ చేస్తుంది. ఇక రైలు వేగంగా ప్రయాణించే సమయంలో వచ్చే కుదుపులను తగ్గించడానికి ఈ రైళ్లలో సెమీ–పర్మనెంట్ కప్లర్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే కుషన్డ్ సీట్లు, ప్రతి సీటు వద్ద ఛార్జింగ్ పాయింట్లు, స్లైడర్ ఆధారిత విండో గ్లాస్, ప్రయాణీకుల సమాచార వ్యవస్థ వంటి ఫీచర్లు ఉన్నాయి.అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లో నాన్–ఏసీ స్లీపర్ కమ్ అన్‌రిజర్వ్‌డ్ క్లాస్ కాన్ఫిగరేషన్‌ను అందించారు. అలాగే ఈ రైళ్లలో వీల్ చైర్ యాక్సెసిబిలిటీ ర్యాంప్‌లు, రైలు డ్రైవర్ల కోసం ఎయిర్ కండిషన్డ్ క్యాబిన్లను ప్రత్యేకంగా డిజైన్ చేశారు.ఇక అధిక వేగంతో రైలు ప్రయాణించే సమయంలో అధిక వేగంతో గాలి ఒత్తిడిని తగ్గించడానికి కోచ్‌ల మధ్య ఖాళీ పూర్తిగా కప్పబడి ఉంటుంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఊపిరాడని ప్రజాస్వామ్యం!

అభ్యుదయకరమైన భారతీయ వార్తా వెబ్‌సైట్ 'న్యూస్‌క్లిక్' పై దాడి చేశారు. పార్లమెంటు ఉభయ సభల్లో 141 మంది ఎంపిలను సస్పెండ్ చేశారు. ఈ రెండు సంఘటనలు భారత ప్రజాస్వామ్యంపై తీవ్ర దాడిగా భావించాల్సి వుంటుంది. పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 141 మంది సభ్యులను డిసెంబర్ 18, 19 తేదీల్లో సస్పెండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని పాలక భారతీయ జనతా పార్టీని వీరు విమర్శించడం వల్లనే ఈ దుస్సాహసానికి ఒడిగట్టారు. వీరు 'అభ్యంతరకరంగా వ్యవహరించి నందుకు' సస్పెండ్ చేశామని ప్రభుత్వం చెపుతోంది. బిజెపికి అనుబంధంగా లేని దాదాపు అన్ని ప్రతిపక్ష పార్టీలు కలిసి 'ఇండియా' కూటమిగా ఏర్పడ్డాయి. ఇంత మందిని పార్లమెంటు నుంచి సస్పెండ్ చేయడం 'ప్రజాస్వామ్య హత్య' ని వారు అభివర్ణించారు. భారత దేశంలో బిజెపి ప్రభుత్వం 'తీవ్ర నియంతృత్వాన్ని' అమలు చేస్తోందని వారు ఆరోపించారు. మా అకౌంట్లను ఆదాయ పన్ను శాఖ స్తంభింప చేయడం వల్ల ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని భారతీయ వార్తా వెబ్‌సైట్ 'న్యూస్‌క్లిక్' ప్రకటించింది. ఎందుకంటే ఈ వార్తా వెబ్‌సైట్‌ను నిశ్శబ్దంగా మూసివేసేటట్టు చేయాలనే ఇలా చేసింది. ఆదాయ పన్ను శాఖ ఈ వెబ్‌సైట్‌ను 'చట్టం పరిధిలో పాలనాపరంగా మూసివేయడానికి' 2021 ఫిబ్రవరి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేత దాడి చేయించింది. ఆదాయ పన్ను శాఖ 2021 సెప్టెంబర్‌లో చేసిన పరిశీలననుసరించి ఆ మరుసటి నెల అక్టోబర్ 3 వ తేదీన పెద్ద ఎత్తున దాడి చేసిందని 'న్యూస్‌క్లిక్' ఎడిటర్లు ప్రకటించారు. ఫలితంగా 'న్యూస్‌క్లిక్' ఎడిటర్ ప్రబీర్ పురకాయస్త, దాని పరిపాలనాధికారి చక్రవర్తిని అరెస్టు చేయడంతో వారిప్పటికీ జైలులోనే మగ్గుతున్నారు. 'భారత ప్రజాస్వామ్య శాఖలు క్షీణిస్తున్నాయి' అని 'ద ఎకనమిస్ట్' పత్రిక 2022 ఫిబ్రవరిలో గుర్తించింది. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ రెండేళ్ళ తరువాత ఇలా అన్నారు. 'చర్చలు, సంప్రదింపుల ద్వారా పాలించడమే ప్రజాస్వామ్యం. ప్రస్తుత పరిస్థితిలో నిర్భయంగా చర్చించినట్టయితే ప్రజాస్వామ్యాన్ని పొందలేకపోతున్నాం. ఓట్లను ఎలా లెక్కిస్తావో అదే ముఖ్యమవుతోంది. అదే ఇప్పుడు పెద్ద సత్యమవుతోంది. ఈ పరిస్థితిని చూసి ప్రజలిప్పుడు భయపడిపోతున్నారు. గతంలో నేనెప్పుడూ ఈ పరిస్థితిని చూడలేదు" అని భారత దేశంలో అత్యంత గౌరవప్రదమైన జర్నలిస్టు, 'ద హిందూ' మాజీ ఎడిటర్ ఎన్. రాప్న్ అంటారు. భారత ప్రజాస్వామ్యం క్షీణిస్తోందని, 'న్యూస్‌క్లిక్' పైన దాడి నేపథ్యంలో చర్చించాలంటేనే భయపడిపోయే పరిస్థితి ఏర్పడిందని 2023 ఆగస్టులో 'ద ప్రాస్‌పెక్ట్' లో ఎన్.రాప్న్ రాశారు. ఈ దాడి 'నా దేశంలో పత్రికా స్వేచ్ఛ ఎంత తక్కువగా ఉందో, దశాబ్ద కాలంగా నరేంద్ర మోడీ 'నవ భారతం'లో దాన్ని అవిచ్ఛిన్నంగా ఎంత తగ్గించేస్తున్నారో! 'న్యూస్‌క్లిక్' కు వ్యతిరేకంగా ప్రభుత్వ యంత్రాంగాం తప్పుడు సమాచారంతో దూషణలకు దిగి భయపడేలా చేస్తోంది' అని ఆయన రాశారు. ప్రపంచం దీన్ని భయంతో వీక్షించాలి' అని పేర్కొన్నారు. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, జర్నలిస్టుల పరిరక్షణ కమిటీ, రిపోర్టర్స్ విథౌట్ బార్డర్స్ వంటి పది సంస్థలు 'ఆన్‌లైన్ విమర్శకులను, పాత్రికేయులను వేధించడం మానుకోవాలి' అని 2022 మే లో ఒక ప్రకటన విడుదల చేశాయి. ప్రభుత్వ విధానాలను విమర్శించినప్పుడు తీవ్రవాద వ్యతిరేక చట్టాలు, దేశద్రోహ నేరం కేసు చట్టాలను జర్నలిస్టులపైన ఎలా ఉపయోగిస్తోందో ఆ ప్రకటనలో పేర్కొంది. పెగాసెస్ స్పైవేర్ వంటి గూఢచర్య సాంకేతికతను ఉపయోగించి జర్నలిస్టుల ప్రైవేటు సంభాషణకు కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం అనుమతించింది. జర్నలిస్టులపైన భౌతిక దాడులు చేసి భయపెడుతున్నారు. ముఖ్యంగా ముస్లిం జర్నలిస్టులపైన, జమ్మూకశ్మీర్ గురించిన వార్తలు రాసే జర్నలిస్టులపైన, 2021 22 మధ్య జరిగిన రైతు ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులపైన ఈ దాడులు జరుగుతున్నాయి. 'న్యూస్‌క్లిక్' పైన ప్రభుత్వం దాడి చేయడం మొదలుపెట్టినప్పటి నుంచి పత్రికలపైన దాడిని మరింత విస్తృతం చేశారు. ప్రబీర్ పురకాయస్త, చక్రవర్తిలను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసినప్పుడు స్పందించినందుకు జర్నలిస్టు సంఘాలపైన పెద్ద ఎత్తున దాడి చేయడానికి సిద్ధమయ్యారు. ఈ పరిణామాల పట్ల ద ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా తీవ్ర విచారాన్ని వ్యక్తంచేసింది. 'నిరంకుశ చట్టాల నీడలో ప్రభుత్వం భయపెట్టే వాతావరణాన్ని కల్పించకూడదు' అని ఎడిటర్స్ గిల్డ్ హితవు పలికింది. "మోడీ నాయకత్వంలో భారత పత్రికా రంగం ఏమాత్రం స్వేచ్ఛగా ఉండలేదు" అన్న శీర్షికతో న్యూయార్క్ టైమ్‌సు ఒక కథనాన్ని రాసింది. మార్చి 2020లో ప్రధాన పత్రికల యజమానులతో సమావేశమైన మోడీ "స్పందింపచేసే అనుకూలమైన కథనాలను" మాత్రమే ప్రచురించాలని కోరారు. కోవిడ్ 19 విపత్తు సంభవించినప్పుడు ప్రభుత్వ వైఫల్యాలను భారత పత్రికలు రాస్తే, మోడీ సుప్రీం కోర్టుకు వెళ్ళి 'ప్రభుత్వ అధికారిక అభిప్రాయాన్ని' తప్పనిసరిగా రాయాలని వాదించింది. ప్రభుత్వ వాదనను తిరస్కరించిన న్యాయస్థానం ప్రభుత్వ అభిప్రాయంతో పాటు తమ వ్యాఖ్యానాలను కూడా రాయవచ్చని స్పష్టం చేసింది. న్యాయస్థానం ఆదేశాలు దురదృష్టకరమని, పత్రికల్లో ముందస్తు సెన్సార్ షిప్‌కు అనుమతినివ్వడమేనని 'ద వైర్' ఎడిటర్ సిద్ధార్థ వరదరాజన్ అన్నారు. 'న్యూస్‌క్లిక్'ను చట్టపరంగా మూసేయాలని భారత ప్రభుత్వం చర్యలు చేపట్టిన కొన్ని నెలల తరువాత కోవిడ్ 19 విపత్తు గురించి, రైతుల ఆందోళన గురించి, రాజ్యాంగం గురించి రిపోర్టర్లు స్వేచ్ఛగా రాసే అవకాశాన్ని 'న్యూస్‌క్లిక్' కల్పించింది.

'న్యూస్‌క్లిక్'పైన జరిపిన వరుస గాలింపు చర్యల్లో ఎలాంటి చట్టవ్యతిరేకమైనవీ కనుగొనలేకపోయారు. విదేశాల నుంచి నిధులు వచ్చినట్టు అస్పష్టమైన సూచనలు చేసినప్పటికీ, భారతీయ చట్టాలననుసరించే 'న్యూస్‌క్లిక్'కు నిధుల సేకరణ జరుగుతోందని యాజమాన్యం స్పష్టం చేసింది. 'న్యూస్‌క్లిక్'పై కేసు చల్లబడుతున్నప్పుడు, 2023 ఆగస్టులో 'న్యూయార్క్ టైమ్‌సు' పత్రిక 'న్యూస్‌క్లిక్'కు వస్తున్న నిధుల గురించి వ్యతిరేకంగా అవమానపరిచేలా, ఊహాగానాలతో ఒక కథనాన్ని ప్రచురించింది. ఆ మరుసటి రోజే ఈ కథనాన్ని 'నేరానికి సాక్ష్యం' గా చూపిస్తూ భారత ప్రభుత్వం 'న్యూస్‌క్లిక్'పైన దాడుల పరంపర కొనసాగించింది. పత్రికా స్వేచ్ఛను భారత ప్రభుత్వం అణచివేస్తోందని 'న్యూయార్క్‌టైమ్‌సు' గతంలో హెచ్చరించిన విషయం మనం మరువకూడదు. 'న్యూస్‌క్లిక్'ను భారత ప్రభుత్వం మూసివేసే చర్యలు చేపట్టడానికి 'న్యూయార్క్ టైమ్‌సు' రాసిన ఈ కథనం అవకాశాన్ని కల్పించింది. దాని ఫలితంగానే ఆదాయపు పన్ను శాఖ ద్వారా వీరిప్పుడు దాడులు చేస్తున్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో గ్యారంటీల గురించి అప్లికేషన్ చేసుకోవాలి

**- ప్రజాపాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ ఎవరు ఆందోళన చెందొద్దు**

**- ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**

పెబ్బేరు, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, రాంపురం గ్రామంలో ఈరోజు ప్రజాపాలన కార్యక్రమం మండల అధికార యంత్రాంగం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది, మిగిలిన ఐదు పథకాలను దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం గురించి ఎవరు ఆందోళన చెందుద్దని ఇది ఒక నిరంతర ప్రక్రియని ప్రజలకు తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన అని ఉద్దేశాన్ని తీసుకొస్తుందని బారోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ లక్ష్మి, గ్రామ సర్పంచ్ బసవరాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సహదేవుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, సత్య రెడ్డి, కాశన్న, శేఖర్ రెడ్డి, బీకుమియ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జిరాక్స్ సెంటర్ల తనిఖీ



ఆలేరు, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజాపాలనలో దరఖాస్తు ఫారాలను అధిక ధరలకు జిరాక్స్ సెంటర్ల లో విక్రయించడాన్ని నియంత్రించేందుకు ఆకస్మిక తనిఖీలను శుక్రవారం ఆలేరు పట్టణంలో స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై వెంకట శ్రీను లు నిర్వహించారు. ఈ సందర్భంగా జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులతో మాట్లాడుతూ అధిక ధరలకు జిరాక్సులు విక్రయిస్తే కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# ఆరని మున్సిపాలిటీ అవిశ్వాస కుంపట్లు

**- 20 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి సై**



జవహర్ నగర్, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): ఇదివరకు ఎక్కడా లేనివిధంగా మున్సిపాలిటీలో అవిశ్వాసాల తీర్మానాలు కొనసాగుతూనే ఉన్నాయి. దాదాపు కొన్ని నెలల క్రితం ప్రారంభమైన అవిశ్వాసాల పరంపర ప్రారంభమై దాదాపుగా అన్ని మున్సిపాలిటీలో ఇదే తంతు జరుగుతుంది. మున్సిపల్ మేయర్ కి మెజార్టీ ఉన్నప్పటికీ కొన్నిచోట్ల మేయర్ ప్రవర్తన, మరికొన్ని చోట్ల అవినీతి అక్రమాలు జరగడం, ఇంకా కొన్ని చోట్ల మేయర్ కౌన్సిలర్ల మధ్య వర్గ విభేదాలు అంతర్గత కలహాలు ఏర్పడడం వల్ల రెండు వర్గాలుగా ఏర్పడి అవిశ్వాసాలు ప్రకటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్లను క్యాంపు రాజకీయాలకు తెర లేపుతూ అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టి కలెక్టర్లకు పంపుతున్నారు. తాజాగా జవహర్ నగర్ లోని మున్సిపల్ కార్యాలయంలో మేయర్ కావ్య పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా అప్పటి మాజీ మంత్రి మల్లారెడ్డి కి తలొగ్గి అవిశ్వాసాన్ని వెనుక నెట్టారు. ఇప్పుడు మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడం కౌన్సిలర్లకు తాజాగా జవహర్ నగర్ మున్సిపల్ మేయర్ కావ్య పై మరో 20 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం ప్రకటించారు. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకొని దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మున్సిపల్ మేయర్ పదవిని చేజిక్కించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. జవహర్ నగర్ లో ఆర్థిక భౌగోళిక వనరులు పుష్కలంగా ఉండడం వల్ల, అక్రమాలు బహిర్గతం కావడం వల్ల జవహర్ నగర్ లో అవిశ్వాసాలకు బీజం పడుతుంది. ఈ క్రమంలో కౌన్సిలర్లకు ఆర్థిక లావాదేవీలు కూడా భారీగానే జరిగాయి.

# కరెంటు కాటుకు బలైన వ్యవసాయ కూలీ





నేరేడుచర్ల, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం, ముకుందపురం గ్రామానికి చెందిన గజానబోయిన సైదులు తండ్రి రాములు(39) వ్యవసాయ కూలి, అనే వ్యక్తి వ్యవసాయ పనుల నిమిత్తం కల్లూరు రెవిన్యూ పరిధిలో పొలం వద్ద పొలం కరికట్టు చేసే క్రమంలో పొలం వద్ద కరెంట్ మోటార్ స్టార్టర్ వైర్ తగిలి కరెంట్ షాక్ గురి అయ్యి ప్రమాద వశాత్తు అక్కడికక్కడే చనిపోయినాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు కలరు, కూతురి వివాహం అయినది. కుమారుడు 10 వ తరగతి చదువుతున్నాడు. ఇట్టి ఘటన పై భార్య సరిత ఫిర్యాదు ఇవ్వగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేయనైనది.

# న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి

**- విద్యార్థి నాయకుడు, న్యాయవాది జనుపల కిషోర్ రెడ్డి**

పెబ్బేరు, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): విద్యార్థి నాయకుడు, న్యాయవాది జనుపల కిషోర్ రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ రోజు రోజుకు న్యాయవాదుల మీద దాడులు ఎక్కువ అవతున్నావని వాటిని తీవ్రంగా ఖండించాలని అన్నారు నిన్న మహబూబ్ నగర్ లో అడ్వకేట్ లక్ష్మా రెడ్డి మీద జరిగిన దాడి చాలా బాధాకరం. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కటినంగా శిక్షించాలని అన్నారు. సమాజం లో న్యాయవాదులు పోషించే పాత్ర చాలా కీలమైనది అలాంటి నాయ్యావాదుల మీద ఇలాంటి దాడులు చేయడం సరికాదన్నారు. న్యాయవాదులు అంతా ఐక్యంగా ఉండాలని ఇలాంటి దాడులకు పాల్పడిన వారి తరుపున అడ్వకేట్లు ఎవరు వాదించవద్దని వారికి శిక్ష పడేవిదంగ కృషి చేయాలని కోరారు. అలాగే అడ్వకేట్లు అందరూ దాడిలో గాయపడిన కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి



న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు కొరకు అనుకూలంగా అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని ఆయన అన్నారు.

# లేబర్ కార్డు కలిగి ఉన్న వారికి ఉచిత మెడికల్ క్యాంపు



నేరేడుచర్ల టౌన్, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): మున్సిపాలిటీ పరిధిలో భవన కార్మికులు, కు ఈ క్యాంపు నందు లేబర్ కార్డ్ వెరిఫికేషన్ చేసి 100 కి పైగా రకాల పరీక్షలు ఉదాహరణ షుగర్ థైరాయిడ్, విటమిన్ డి ఊపిరితిత్తులు, కిడ్నీ, లివర్, గుండె, బ్లడ్ గ్రూపింగ్, క్యాన్సర్, ఎలర్జీ సంబందిత సమస్యలకు వైద్య పరీక్షలు చేయబడుననీ, లేబర్ కార్డు కలిగిన వ్యక్తులు ఆరోగ్య సమస్యలు ఉచితంగా బ్లడ్ టెస్ట్, ఈసీజీ మెడికల్ క్యాంప్ ని అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి, ప్రోగ్రాం ముఖ్యఅతిథిగా, డిసి తారక్, సిసిఎస్, శ్రీనివాసు, రాకేష్ టీం సభ్యులు మరియు 200 మందికి బ్లడ్ టెస్ట్ ఈసీజీ నిర్వహించారు.

# ప్రజా పాలన సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





రాజాపేట, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్) రాజపేట మండలం, రఘునాథపురం గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల సేకరణ వివరాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ప్రజలవద్దకే పాలన అనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమన్నీ నిర్వహించారని తెలిపారు. ప్రతి పథకాన్ని అందరికీ చేరేలా చూస్తానని హామీ ఇచ్చారు. రఘునాథపురం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రఘునాథపురం చేనేత కార్మికులకు ప్రత్యేక ప్యాకేజీ కోసం తోర్పడతానని తెలిపారు. దీంతోపాటు రఘునాథపురం మండలం ఏర్పాటు కోసం సంబంధిత మంత్రులతో చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, తహశీల్దార్ దామోదర్ యాదవ్, స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, ఎంపీఓ దినకర్, ఎస్సై సుధాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజాపేట లో ప్రజా పాలన సమావేశం




**- ప్రజల నుంచి దరఖాస్తుల వరద**

రాజాపేట, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన రాజపేట మండలంలో శుక్రవారం రఘునాథపురం రాజపేట గ్రామాలలో నిర్వహించారు. ఆర్ గ్యారంటీల పథకాల మంజూరి కోసం రెండు గ్రామాల నుండి 1200 కు పైగా దరఖాస్తులు ప్రజల నుంచి వచ్చాయి రాజాపేటలో ఎంపీవో దినకర్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఏవో మాధవి, సర్పంచ్ ఆడేపు ఈశ్వరమ్మ శ్రీశైలం, నాయబ్ తాసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి ఇతర అధికారులు వివరించారు. 10 కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. విద్యుత్ శాఖ అధికారి నర్సింలు, రాజపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి, తదితరులున్నారు.

# ప్రజపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీటీసిల ఫోరం అధ్యక్షుడు తిమ్మపురం మహేందర్ రెడ్డి**

రామన్నపేట, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మెరుగైన పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెల్లంకి ఎంపీటీసీ తిమ్మపురం మహేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం ఐదు గ్యారెంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో భాగంగా శక్రవారం మండలంలోని వెళ్ళంకి గ్రామంలో నిర్వహించారు. అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలంధర్



రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దలు, దొమ్మాటి లింగారెడ్డి, నకరికంటి స్వప్న రవీందర్, సైదులు, గంజి నరసింహ, గంజి చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

## చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం





రామన్నపేట, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): మండలంలోని సిరిపురం గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల, అంతర్గత మురికి కాల్వ నిర్మాణం పనులకు శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను పకడ్బందీగా అమలు చేస్తుందని అయిన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, సర్పంచ్ అప్పం లక్ష్మీ నర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, టిడిపి రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్, తహశీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను విజయవంతం చేయాలి





యాదగిరిగుట్ట, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని యాదాద్రి జిల్లా ఏ.ఎం.ఓ జె.శ్రీనివాస్ ఉధ్యాయులను కోరారు. పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా గురువారం జిల్లా మానిటరింగ్ టీమ్ సభ్యులు పెసరు లింగారెడ్డి, శ్రీహరి అయ్యంగార్ లతో కలిసి ఆయన యాదగిరిగుట్ట మండలం లోని వివిధ పాఠశాలలను పరిశీలించారు. బోధనాభ్యాసన ప్రక్రియలను క్రమ పద్ధతిలో కొనసాగించాలని ఆయన సూచించారు. విద్యార్థుల హాజరును, ప్రగతిని క్రమం తప్పకుండా మదింపు చేసి, ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరారు. 10 వ తరగతి విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధను పెట్టి, లక్ష్య కార్యక్రమం ప్రకారం వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. మండలము లోని దాతారుపల్లి, మల్లాపురం జి.ప. ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలను బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు ప్రభాకర్, ఉధ్యాయులు సంధ్య, రాధిక, వెంకటేశ్వర్లు, పురుషోత్తమా చారి, భాస్కర్, వెంకట్ రెడ్డి, భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ చలో పార్లమెంట్ జయప్రదం చేయండి

**– మండల అధ్యక్షులు మేకల జలేందర్**



రామన్నపేట, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): విద్యా విధానంలో అసమానతలు తీసుకువచ్చే నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దు చేయాలని జనవరి 12న ఢిల్లీలో జరిగే పార్లమెంట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్.ఎఫ్.ఐ మండల అధ్యక్షులు మేకల జలేందర్ అన్నారు. స్థానిక మండల కేంద్రంలో సుభాష్ సెంటర్లో నాయకులతో కలిసి ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం తీసుకువచ్చిన"నూతన జాతీయ విద్య విధానం" పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలను చదువుకు దూరం చేస్తుందని, కార్పొరేట్ దోపిడిదారులకు తివాచీ పరుస్తుందన్నారు. రాజ్యాంగ విలువల్ని,లక్ష్యాలను నిర్వీర్యం చేస్తూ మూడత్వాలను మత భావాలను ప్రేరేపిస్తుందన్నారు. విద్యారంగానికి నిధులు కేటాయింపులో లేని సోయి చట్టాన్ని మార్చడంలో ఎందుకుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబించే విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు పుట్టల ఉదయ్, కంబాలపల్లి సాయి, జంపాల దినేష్, దామెర వంశీ, మేకల శివ, తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ రఫీ నీ పరామర్శించిన టి జేయు

## జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్



భువనగిరి టౌన్, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, కిరణాలు తెలుగు దినపత్రిక విలేఖరి మహమ్మద్ రఫీ ఇటీవల బైక్ పై వెళుతుండగా ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ మరియు జిల్లా కమిటీ సభ్యులు కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివ తదితరులు పాల్గొన్నారు.

# పనులు మొదలు.. అంతలోనే పగుళ్లు



ముదిగుబ్బ, : ఓ వైపు రోడ్డు నిర్మాణం చేపడుతుండగానే మరో వైపు పది రోజులకే పగుళ్లిచ్చింది. ఇది చూసిన వాహనదారులు, ప్రజలు అవాక్క వుతున్నారు. ముదిగుబ్బ మండలంలోని మలకవేములక్రాస్ నుంచి దొరిగల్లు – పులివెందుల ఘాట్ రోడ్డు వరకు 23 కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మాణానికి రూ.6,93,47,000 నిధులు మంజూరయ్యాయి. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద రోడ్డు నిర్మించేందుకు 2022 ఫిబ్రవరి 14న ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి శంకు స్థాపనచేశారు. పనులు ప్రారంభించడంలో గుత్తేదారులు ఆలస్యంచేసి రెండు నెలల కిందట రోడ్డు చదునుచేసి పనులు ప్రారంభించారు. కదిరి మండలంలోని రాచవారిపల్లితండా నుంచి గొల్లపల్లి వరకు మొదట నిర్మించిన తారురోడ్డు పది రోజులకే పగుళ్లిచ్చింది. అతితక్కువ మందంతో తారురోడ్డు నిర్మించడమే ఇందుకు కారణమని వాహనదారులు వాపోతు న్నారు. కొండగట్టుపల్లి నుంచి తప్పెటవారిపల్లి మీదుగా మల్లేపల్లి, టీఎన్ పాళ్యం వరకు తారు రోడ్డు నిర్మిస్తుండగానే మొదట నిర్మించిన రోడ్డు పగుళ్లి వ్వడంతో గుత్తేదారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పెనుకొండ పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా... రోడ్డు నాణ్యతను పర్యవేక్షిస్తామని, తక్కువ మందంతో వేసి ఉంటే గుత్తేదారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



రామన్నపేట, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): మండలంలోని నీర్నెముల గ్రామనికి చెందిన చిప్పలపల్లి మధు శుక్రవారం అకాలంగా మృతి చెందడంతో మృతదేహాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరమల్ల నవీన్ కుమార్, వార్డు సభ్యులు నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, నోముల విష్ణు, ఆవుల యుగెందర్, ముత్యాల శివ, చిప్పలపల్లి స్వామి, నోముల తిలక్, చిప్పలపల్లి రామచంద్రం, తదితులు పాల్గొన్నారు.

# నకిలీ పోలీసుల ఆట కట్టించిన షాద్‌నగర్ పోలీసులు

**– పోలీసుల పేరుతో లారీలను దోచుకునే ఇద్దరి అరెస్ట్**

**– రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 10 కేసుల్లో పాత నేరస్తులు**

**– షాద్‌నగర్ మీడియా సమావేశంలో "ఏసిపి రంగనాథ్"**



షాద్ నగర్, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): నకిలీ పోలీసుల పేరుతో రాత్రివేళలో లారీలను ఆపి అందులో డ్రైవర్ల వద్ద నగదును దోచుకునే ఇద్దరు దొంగలను షాద్‌నగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. పోలీసుల పేరు చెప్పి వాహనాలను తనిఖీల పేరిట ఆపి డబ్బులు దోచుకుంటున్న వీరి ఆటలను పోలీసులు కట్టించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్లో శుక్రవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో స్థానిక ఏసీపీ రంగస్వామి వివరాలు వెల్లడించారు. డిసెంబర్ 5న షాద్‌నగర్ అన్నారం జంక్షన్ సమీపంలో అనూస్ పరిశ్రమ వద్ద నారాయణపేట జిల్లా మక్తల్ పరిధిలోని జానంపేట నుండి వడ్ల లోడ్ లారీ జడ్చర్ల నుండి హైదరాబాద్ వెళు తుండగా నెంబర్ ప్లేట్ లేని యాక్టివా బైక్ పై వచ్చిన దుండగులు లారీని అడ్డగించి పోలీసులమని చెప్పి డ్రైవర్ ను బెదిరించి అతని వద్ద ఉన్న 50వేల రూపాయలను దోచుకున్నారని తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా శుక్రవారం షాద్ నగర్ పోలీసులు మరియు శంషాబాద్ సిసిఎస్ విభాగం పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో కేసును చేదించినట్లు ఏసిపి తెలిపారు. నిందితులైన హైదరాబాద్ చింతల్ మెట్ (రాజేంద్రనగర్) సయ్యద్ అన్వర్ అలియాస్ లాల, మహమ్మద్ షోహెబ్ అరెస్టు చేసి విచారించారు. డిసెంబర్ 5వ తేదీన పోలీస్ స్టేషన్ పరిధిలో అనూస్ జంక్షన్ వద్ద లారీ ఆపి రెండు బైకులపై వచ్చినట్లు నేరస్తులు పేర్కొన్నారు. అతని వద్ద ఉన్న రూ.50,000/- రూపాయల నగదు దొంగిలించినట్లు విచారణలో నిర్ధారించినట్లు చెప్పారు. నిందితుల నుండి యాక్టివా బైక్ 1100 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, అడిషనల్ డిసిపి రషీద్, సైబరాబాద్ క్రైమ్ అడిషనల్ డిసిపి నర్సింహారెడ్డి, సిసిఎస్ ఏసిపి శశాంక్ రెడ్డి, షాద్ నగర్ ఎసిపి రంగస్వామి పర్యవేక్షణలో కేసు దర్యాప్తులో సీఐ ప్రతాప్ లింగం, క్రైమ్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి, శంషాబాద్ సిసిఎస్ ఇన్స్పెక్టర్ వీరబాబు, సిబ్బంది మోహన్ జాకీర్ కరుణాకర్ రాజు యాదగిరి రఫీ కేసు చేదించడంలో ప్రధాన పాత్ర పోషించారని ఏసిపి తెలిపారు. వీరికి తగిన రివార్డులను పై అధికారుల ద్వారా అందజేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఇద్దరు నిందితులు సయ్యద్ అన్వర్, మొహమ్మద్ సోహెల్ ను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు చెప్పారు. స్కూటీ నెంబర్ టీఎస్ జిఎఫ్ 0897 స్వాధీన పరుచుకున్నట్టు చెప్పారు. ఈ కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు షాభాజ్, హైదర్ కోసం గాలిస్తున్నట్టు ఏసిపి తెలిపారు. ఈ ముఠాపై ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని పలు పోలీస్ స్టేషన్లలో కేసు ఉన్నట్టు తెలిపారు. శంషాబాద్ పోలీస్ స్టేషన్ రెండు కేసులు, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్లో మరో కేసు, షామీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఒక కేసు, మేడ్చల్ పోలీస్ స్టేషన్లో మరో కేసు, చేవెళ్ల పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో కేసు, ములుగు పోలీస్ స్టేషన్లో కేసు, పటాన్చెరువు పోలీస్ స్టేషన్ లో కేసు, సిద్దిపేట పోలీస్ స్టేషన్లో ఒక కేసు చొప్పున మొత్తం పది కేసులు వారిపై ఉన్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో సిఐ ప్రతాప్ లింగం డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి ఎస్సై దేవిక తదితరులు పాల్గొన్నారు.

# చెరువు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టాలి : సిపిఎం



తాడేపల్లి :ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం చెరువు ప్రాంతంలో సమగ్రంగా రోడ్లు నిర్మాణం చేపట్టాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చెరువు ప్రాంతంలో రోడ్లును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు వెంకటరెడ్డిని కలిసి రోడ్లు సరిగా లేనందున పరిసరాలలో వాడిన మురుగు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతుందని తెలిపారు. వర్షాలు కురిసే సమయంలో రోడ్లు పల్లంగా ఉండడం వలన వర్షపు నీరు నిలిచి, రాత్రి వేళల్లో దోమలు అధికంగా ప్రబలుతున్నాయని ఆవే దన వ్యక్తం చేశారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ పేదల నివసించే చెరువు ప్రాంతంలో సరైన మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చెరువు ప్రాంతంలో రోడ్లన్నీ సమగ్రంగా వేయాలని, డ్రైన్లు నిర్మాణం చేపట్టి, మురుగునీటిని బయటికి పంపే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా చెరువు నుండి, మరో రోడ్డుకు వెళ్లే లింకు రోడ్లను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులను అధికారులు నిర్లక్ష్యం వహించ కుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పేదలు రోగాల బారిన పడకుండా మురుగునీరు నిలిచిన చోట బ్లీచింగ్ చల్లి, దోమల ఫాగింగ్‌కు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు ఘనంగా సన్మానం




రాజాపేట, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను రాజాపేట మండల సీనియర్ జర్నలిస్టు చీర మహిపాల్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ శుక్రవారం రాజపేట మండలంలోనీ రఘునాథపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమం అనంతరం శాలువా, బొకేతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గ్రామానికి చెందిన యువకులు, మహిళలు, వివిధ వర్గాల వారు కూడా ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి , సంక్షేమానికి కృషి చేయవలసిందిగా కోరారు. ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని తెలిపారు.

# పేద ప్రజల కోసం పని చేస్తుంటే ఓర్వలేక చౌక బారు విమర్శలు

**– కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి**



తుర్కపల్లి, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): ప్రజలలో తనకున్న ఆదరణను ఓర్వలేకనే కొందరు చౌకబారు విమర్శలు చేస్తున్నారని నాగాయపల్లి ఎంపీటీసీ భర్త,కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలంలోని చిన్న లక్ష్మపూర్ గ్రామంలో దళితులకు సంబంధించిన భూ సమస్యల్లోకి తనను అనవసరంగా లాగి తన పేరు పరువుకు నష్టం వాటిల్లే విధంగా కొందరు నాయకులు కావాలని తనపై బురదజల్లుతున్నారని ఆయన మండిపడ్డారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, లక్ష్మపురం గ్రామానికి చెందిన మోత్కుపల్లి లలిత అనే మహిళ తమ భూములను, గ్రామ దళితుల భూములను కబ్జా చేసుకున్నాడని తనపై అభియోగం మోపుతూ సోషల్ మాధ్యమాల్లో వీడియో ను పోస్ట్ చేస్తూ తనను అవమానానికి గురిచేశారని, మోత్కుపల్లి రఘు అనే వ్యక్తి రాజకీయ అండదండలతో ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాప్రతినిధులను, సామాన్య ప్రజలను బెదిరిస్తాడని, అందులో భాగంగానే లలిత అనే దళిత మహిళతో వీడియోలు మాట్లాడించి అనవసర రాద్ధాంతం చేస్తున్నారని బాస్కర్ రెడ్డి మండిపడ్డారు. తనను మానసికంగా, రాజకీయంగా దెబ్బకొట్టాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని, తాను ఎలాంటి కబ్జాలకు అన్యాయాలకు పాల్పడలేదని ఒకవేళ తాను తప్పు చేసినట్టు నిరూపిస్తే చట్టపరమైన ఏ శిక్షకైనా సిద్ధమని తెలుపుతూ, తనను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తులపై పరువునష్టం దావా వేస్తానని, కావాలని తనను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాగా తమ భూములు ఎవరు కబ్జా చేయలేదని, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ దళితులకు ఎన్నో సహాయ కార్యక్రమాలు చేశాడని మోత్కుపల్లి ప్రసాద్, కుమార్, రాజేశ్వరి, బాలమని కుటుంబ సభ్యులు తెలిపారు. తమ కుటుంబాలకు చెందిన భూ సమస్యల్లోకి కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ని లాగడం సరికాదని వారు తెలిపారు. రాజకీయ పబ్బం గడపడానికి ఎస్సి, ఎస్టీ చట్టాన్ని దుర్వినియోగం చేయడం మంచిపద్దతి కాదని అన్నారు. ఈకార్యక్రమంలో దుబాల కృష్ణ రెడ్డి, చిన్న నాయక్, వార్డుమెంబర్ నరేష్ నాయక్, బాస్కర్, మహిపాల్ రెడ్డి, నవీందర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వేముల

- రసాభాసగా సర్వసభ్య సమావేశం
- పలు శాఖల అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు
- గత ప్రభుత్వ పాలన ఇష్టానుసారంగా జరిగింది
- అవినీతి ఆరోపణలపై ఎంక్వయిరీ జరపాలని తీర్మానం
- గతం గతహా నేటి నుండి నూతన పాలనకు శ్రీకారం చుట్టాలి
- రామన్నపేట మండలం అన్ని రకాలుగా వెనుకబడి ఉంది
- ఎమ్మెల్యే వేముల వీరేశం





రామన్నపేట, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కన్నబోయిన జ్యోతి బలరాం అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. మొదటగా ప్రారంభంలో పలు శాఖ అధికారులు వారి నివేదికలు చదివి వినిపించారు. వారి శాఖల పని తీరును ప్రజా ప్రతినిధులు అధికారులు చేసిన తప్పులను వెలికి తీసి ప్రశ్నల వర్షం కురిపించారు. శాఖల వారి నివేదికలో విద్యా శాఖ నుండి మండల అధికారి ఇంఛార్జి గా కొనసాగడం, ఒకే వ్యక్తి ఎనిమిది మండలాలకు ఇంఛార్జి ఉండటం విధులు నిర్వహణపై చర్చ జరిగి, ఎలా విధులు నిర్వహిస్తారు అని ప్రశ్నించారు. కొత్తగూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ బిల్డింగ్ శంఖుస్థాపన చేసి వదిలేశారని, వేసిన సి సి రోడ్డు పనుల ఇరువైపులా ఇప్పటి వరకు కూడా మట్టి పోయకుండా వదిలేశారని సభ సర్పంచ్ చిల్లర కైలాసం దృష్టికి తీసుకొచ్చారు. 15వ ఆర్థిక సంఘం నిధులు అందరూ ఎంపీటీసీ లకు ఇవ్వకుండా వారికి నచ్చిన వారికి వారి గ్రామాలకు ఇచ్చి మిగిలిన గ్రామాలు గాలికొదిలేసి ఇష్టం వచ్చినట్టు పనులు చేసుకున్నారని ఆరోపించారు. కమిషన్ల కొరకే అనుకున్నవారికి కాంట్రాక్టులు ఇచ్చారని సమావేశంలో ఆరోపించారు. కొన్ని పనులకు సంబంధించి తీర్మానాలు లేకుండానే ఇష్టం వచ్చినట్లు పనులు చేసుకున్నారని అన్నారు. కనీసం ప్రోటోకాల్ పాటించకుండా వ్యవస్థను ఆగం చేశారని సభలో నిలదీశారు.





ఈ సమావేశంలో కొద్దిమంది ఎంపీటీసీలు గత ప్రభుత్వ పాలనలో చేసినటువంటి పనులకు సంబంధించి అవినీతి జరిగిందని ఆరోపణలు చేసి సమావేశంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పరిపాలన ఇష్టానుసారంగా జరిగిందని, ఎంపీటీసీ సభ్యులు ఆరోపిస్తున్న అవినీతిపై ఇప్పుడు సభలో వాదోపవాదాలు చేసుకోకుండా అప్పుడు చేపట్టి పనులపై ఉన్నటువంటి తీర్మానాలపై ఎంక్వయిరీ చేయించి ఎవరు అవినీతి చేశారు. అనేదానిపై ఆరోపణలు లేదా నిందలు వేయాలని ఊరికనే ఒకరిపై ఒకరు దురుసుగా మాట్లాడుకోవద్దని ఈ ఎంక్వయిరీ సంబంధించి సర్వసభ్య సమావేశంలో తీర్మానాలు చేసి జిల్లా స్థాయికి పంపించి ఒక స్పెషల్ ఆఫీసర్ తో ఎంక్వయిరీ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానించాలని అన్నారు. గతం గతహా నూతన పాలనకి శ్రీకారం చుట్టాలని ఈ పరిపాలనకి ప్రజాప్రతినిధులు అధికారులందరూ సహకరించి సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. వ్యవస్థ మొత్తం తప్పుగాడిలో ఉన్నదని గతంలో ఏ స్కీం పెట్టిన అది స్కామ్ గానే మారిందని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నో శిలాఫలకాలు వేశారని దానితో ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నారని వాటికి పూర్తి చేయడానికి నిధులు లేవని సాంక్షన్లో సరిగ్గా లేవని టెండర్లు లేవని ఈ పథకాలకు సంబంధించిన పనులు ప్లానింగ్ ప్రకారం అమలు చేయుడం లేదని అన్నారు. ఇకనుండి చేయబోయే పాల పాలనలో అభివృద్ధి పనులకు సంబంధించి వక్క ప్రణాళికతోనే ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి పనులు అవి అభివృద్ధి పనులైనా సరే చేయకుండా ఆగిన ఉపయోగపడే విధంగా చూడాలని అన్నారు. భువనగిరి నుండి చిట్యాల రోడ్డుకు నాలుగు లైన్ల ఏర్పాటుకు పూర్తిగా ఆమోదం లభించిందని ఆ ఫైల్ ప్రాసెస్ లో ఉన్నదని త్వరలోనే పనులు ప్రారంభ దిశగా అడుగులు వేస్తాయని అన్నారు. రామన్నపేట మండలం అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నదని అన్నారు. అభివృద్ధి లో ముందుకు తీసుకపోతననీ హామీ ఇచ్చారు. రామన్నపేట ను పాత నియోజకవర్గ పునరుద్ధరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు స్వతంత్రం ఇస్తూ పనులు ముందుకు సాగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీడీవో జి.జలంధర్ రెడ్డి, తతశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపీఓ అంజిరెడ్డి సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల మండల అధికారులు వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే వేముల వీరేశం ను సన్మానించిన రామన్నపేట జర్నలిస్టులు



రామన్నపేట, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశమును శుక్రవారం కార్యాలయ ఆవరణలో ఆయనను కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఏటెల్లి శ్రీనివాస్, కనతాల శశిధర్ రెడ్డి, మహమ్మద్ తాకియుద్దీన్, బోయపల్లి యాదయ్య, శివరాత్రి రమేష్, లవణం ఉపేందర్, కొండ మల్లేశం గౌడ్, మహమ్మద్ గౌస్, బత్తుల గణేష్, జినుకల శ్రీనివాస్,ముత్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసిపి శివరాం రెడ్డి



రాజపేట, డిసెంబర్ 29(తీన్మార్ న్యూస్): రాజపేటలోని పోలీస్ స్టేషన్ ను గురువారం రాత్రి యాదగిరిగుట్ట ఏసిపి శివరాం రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస స్టేషన్ లోని వార్షిక కేసులను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలను మండలంలోని గ్రామాలలో శాంతి భద్రతల గూర్చి ఎస్సై సుధాకర్ రెడ్డి ఇతర పోలీసు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యం, చెట్ల పెంపకం ఏసిపి అభినందించారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ స్టాఫ్ పాల్గొన్నారు

## మహాలక్ష్మి ఎఫెక్ట్.. ఆ సమస్యలను పరిష్కరించాలంటూ హైర్ బస్సుల సమ్మె సైరన్

**5 నుంచి సమ్మెకు వెళ్లే యోచనలో ఓనర్లు**
**మహిళలకు ఉచిత ప్రయాణంతో ఇబ్బందులు..**
**ఓవర్‌లోడ్ ఇన్సూరెన్స్ నిబంధనలు మార్చాలి..**
**సమస్యల పరిష్కారానికి డెడ్‌లైన్**



హైదరాబాద్, డిసెంబర్ 28 : ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ద్వారా ఉత్పన్నమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ అద్దెబస్సుల యజమానుల సంఘం డిమాండ్ చేసింది. తమ ప్రధాన సమస్యలను జనవరి 5లోపు పరిష్కరించాలని, లేదంటే అదే రోజు నుంచి బస్సులను నిలిపివేస్తామని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా 2,700 ఆర్టీసీ అద్దె బస్సులు తిరుగుతున్నాయి. వీటిలో వెయ్యి ఎక్స్‌ప్రెస్‌లు, 700 పల్లె వెలుగు బస్సులు, మిగిలిన వెయ్యి సిటీ బస్సులు ఉన్నాయి. ఉచిత ప్రయాణం కారణంగా బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య పెరిగింది. ఫలితంగా బస్సుల్లో ఓవర్‌లోడ్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ కారణంగా అద్దె బస్సుల యజమానులకు ఆర్టీసీ చెల్లించే ధరలు గిట్టుబాటుకావడం లేదు. దీనికి తోడు రిజిస్ట్రేషన్ సమయంలో విధించిన నిబంధనలు తలనొప్పిగా మారాయి. సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ వర్తించదు. బస్సు యజమానులే నష్టాన్ని భరించాల్సి వస్తుంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఈ నిబంధనను సడలించాలని హైర్‌బస్ యజమానులు కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నారు. ఓవర్‌లోడ్ కారణంగా కేఎంపీఎల్ బాగా తగ్గిపోయిందని, మైలేజీ 4.8 కిలోమీటర్లకు పడిపోతున్నదని చెప్తున్నారు. కాబట్టి కేఎంపీఎల్‌ను 4.5 కిలోమీటర్లకు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. లీజ్ కింద ఒక్కో బస్సుకు ప్రభుత్వం డీజిల్ పోసి నెలకు రూ.80–90 వేల అద్దె చెల్లిస్తున్నదని, ఇందులో డ్రైవర్ జీతం పోగా రూ.60 వేలు ఈఎంఐలకు పోతున్నదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తమ సమస్యలపై అన్ని రీజియన్లలో సమావేశాలు నిర్వహించి, తుది నిర్ణయానికి వచ్చినట్టు ఆర్టీసీ అద్దె బస్సుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అబ్బా మధుకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. జనవరి 5లోపు సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్తామని తేల్చి చెప్పారు.

## ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ ఎగ్జామ్స్.. మార్చి 18న పది పరీక్షలు షురూ!

- ఒకట్రెండు రోజుల్లో విడుదల కానున్న షెడ్యూల్
- పదోతరగతి పరీక్షలు మార్చి 18 నుంచి జరిగే చాన్స్



హైదరాబాద్, డిసెంబర్ 28: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. 2024 ఫిబ్రవరి 28 నుంచి మార్చి 18 వరకు పరీక్షలను నిర్వహిస్తారు. ప్రీ ఫైనల్ ఎగ్జామ్ జనవరిలో, ఫిబ్రవరి 1న ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇంటర్మీడియట్ బోర్డు రూపొందించిన ఈ ప్రతిపాదనలకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. పరీక్షల షెడ్యూల్‌ను ఒకట్రెండు రోజుల్లో ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేయనున్నది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తారు. ఒకరోజు ఫస్టియర్ వారికి, మరోరోజు సెకండియర్ వారికి పరీక్షలను నిర్వహిస్తారు. ఈ ఏడాది తొలిసారి ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఇంగ్లిష్ పేపర్‌ను 80 మార్కులకే కుదించారు. వార్షిక పరీక్షలు, ప్రాక్టికల్స్, ఇంటర్నల్స్‌తో కూడిన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేయనున్నారు. మార్చి 18 నుంచి ఎస్సెస్సీ పరీక్షలు! పదో తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌పైనా అధికారులు కసరత్తు చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. మార్చి 18 నుంచి నిర్వహించే అవకాశాలున్నాయి. మొత్తం ఏడు రోజులపాటు పరీక్షలను నిర్వహించనుండగా, మార్చి నాలుగు వారంలో పరీక్షలు ముగియనున్నాయి.

## అయోధ్యకు చేరుకున్న 620 కిలోల బరువున్న గంట

హైదరాబాద్ : అయోధ్యలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయంలో 620 కిలోల బరువున్న గంటను అమర్చనున్నారు. తమిళనాడులో ప్రత్యేకంగా తయారైన ఈ గంటను ఆలయంలో నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం అమర్చనున్నారు.

ప్రస్తుతం ఈ గంట అయోధ్య చేరుకుంది. ఈ గంటపై జై శ్రీరాం అని రాసి ఉంది. మరోవైపు జనవరి 22న అయోధ్య రామాలయంలో రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్టకు ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ సహా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు.

కాగా, రామ లాలా విగ్రహాలను శిల్పులు గణేష్ భట్, అరుణ్ యోగిరాజ్, సత్యనారాయణ పాండే తయారు చేస్తున్నారు. కాశీ నుంచి గణేశ్వర్ శాస్త్రి ద్రవిడ్, లక్ష్మీకాంత్ దీక్షిత్ ప్రాణ ప్రతిష్ఠా పూజను నిర్వహిస్తారని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలిపింది. ప్రతిష్ఠాపన కార్యక్రమం అనంతరం విశ్వప్రసన్న తీర్థ జీ నేతృత్వంలో 48 రోజుల పాటు మండల పూజలు జరుగుతాయని ట్రస్ట్ పేర్కొంది.




## ఆదివాసీ పల్లెల్లో దాహం కేకలు

### వేసవికి ముందే నీటి కోసం పరుగులు



ఆదిలాబాద్: వేసవి రాకముందే ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీ పల్లెల్లో నీటి ఎద్దడి నెలకొంది. మిషన్ భగీరథ నీరు రాక దాహార్తిని తీర్చుకోవడం కోసం కోసుల దూరంలో ఉన్న నీటి వనరులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఉమ్మడి జిల్లా ఏజెన్సీలో పరిధిలో 129 ఆదివాసీ ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా లేదని అధికార యంత్రాంగం 2016లోనే గుర్తించింది. అదే ఏడాది ఒక్కో ఆదివాసీ గూడేనికి రూ.4.53 లక్షల వ్యయంతో సౌరశక్తి పంపుసెట్లను ఏర్పాటు చేసేలా గ్రామీణ నీటి సరఫరా యంత్రాంగం రూ.5.84 కోట్లను కేటాయించింది. రాజస్థాన్‌కు చెందిన జైన్ ఇరిగేషన్ సిస్టం కంపెనీతో 90 రోజుల వ్యవధిలో నీటి వసతి కల్పించేలా ఆర్‌డబ్ల్యూఎస్ ఒప్పందం కుదుర్చుకుంది. నిధులు నీళ్లలా కరిగిపోయాయే తప్పితే ఏ ఒక్క ఆదివాసీ గ్రామానికి తాగునీరు అందలేదు.

మిషన్ భగీరథ పైపులైన్లు, ట్యాంకులు నిరుప యోగంగా మారాయి. భగీరథ కోసం రూ.కోట్లు ఖర్చయినా ఆదివాసీ పల్లెల్లో సరైన రీతిలో సరఫరా కావడం లేదు. అధికారుల మధ్య సమన్వయలోపం ఆదివాసీ పల్లెలకు శాపంగా పరిణమిస్తోంది. నేరడిగొండ మండలం పీచరలో 370 జనాభా ఉండే ఈ పల్లెలో అందరిదీ ఆదివాసీ నాయకపోడు తెగనే. ఊళ్లోఉండే రెండు బోర్లు పని చేయడం లేదు. మిషన్ భగీరథ ట్యాంకు నిర్మించడంతో ఆ బోర్లకు మరమ్మతులు చేయలేదు. ఇప్పుడు భగీరథ నీళ్లు రావడంలేదు. పాత బోర్లు పని చేయడం లేదు. ఫలితంగా ఊరవతల ఉన్న ఒకే ఒక బోరుపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రతి రోజు వేకువన 5, 6 గంటల నుంచి ఉదయం 11 వరకు నీటి కోసం కుస్తీ పట్టక తప్పడం లేదు. బోరునీళ్లు రాకుంటే గ్రామానికి చెందిన హన్మంతు అనే రైతు పంట చేనుకు అమర్చిన పైపునుంచి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోంది. సమస్య ఎమ్మెల్యే, ఎంపీ దృష్టికి వెళ్లినా పరిష్కారం కాలేదనేది ఆదివాసీల ఆవేదన.. తిర్యాణి మండలం ఆదివాసీ పల్లె ఇప్పగూడ దుస్థితి ఇది. మొత్తం 15 కుటుంబాలు. 60 మంది జనాభా. మనిషికి సగటున 100 లీటర్ల చొప్పున 6 వేల లీటర్ల నీరు అవసరం.

## పంటకు నీరందించేందుకు ప్రయాస



కన్నాయిగూడెం: మండలంలోని చిట్యాలలో రైతులు తమ వరిపంటకు నీరందించడానికి అవస్థలు పడుతున్నారు. నీటి వసతి లేకపోవడంతో రోడ్డు పక్కన నిలిచిన నీటిని డీజిల్ ఇంజిన్‌లతో తరలిస్తూ వ్యయ ప్రయాసలు పడుతున్నారు. సదరు ప్రాంతంలో మోటార్లు పెట్టడానికి వీలు లేకపోవడంతో తమ ఎడ్ల బండ్లను నిలబెట్టి వాటిపై మోటార్లను అమర్చి సాగు నీటిని తరలించుకుంటున్నారు. పంటను రక్షించుకోవడానికి ప్రయాస తప్పడం లేదంటున్నారు. రామప్ప తూర్పు దారిపై అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. మూడు నెలల క్రితం సరస్సు మత్తడి ప్రవాహ ఉద్ధృతికి తెగిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నీటి ప్రవాహం కాస్త తగ్గింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేస్తే కార్తికమాసం సందర్భంగా వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండనుంది. తూర్పు రోడ్డు నుంచి (వాస్తు రోడ్డుపై) వచ్చి పూజలు నిర్వహించుకుంటామని భక్తులు కోరుతున్నారు. కన్నాయిగూడెం మండలంలో పూర్తి గిరిజన ఆవాస గ్రామమైన కంతనపల్లిలో రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. నియంత్రికను పక్కకు జరపాలని పంచాయతీ తరఫున ఎన్పీడీసీఎల్ ఉన్నతాధికారులకు లేఖ రాశారు.

# 8.97 శాతం పెరిగిన నేరాలు.. 175 మందిపై పీడీ యాక్ట్

## – డీజీపీ రవిగుప్తా



హైదరాబాద్: రాష్ట్రంలో గతేడాదితో పోలిస్తే 8.97 శాతం నేరాలు పెరిగాయని డీజీపీ రవిగుప్తా అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఒక శాతం తగ్గాయని చెప్పారు. కోర్టు శిక్షలు 41 శాతం, జీవిత ఖైదు 39 శాతం పెరిగాయని వెల్లడించారు. రాష్ట్ర వార్షిక నేర నివేదికను డీజీపీ రవిగుప్తా విడుదల చేశారు. నేరాలకు పాల్పడుతున్న 175 మందిపై పీడీయాక్ట్ నమోదుచేశామన్నారు. సమాజానికి డ్రగ్స్, సైబర్‌క్రైమ్ సవాలుగా మారాయని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామని తెలిపారు.

ఈ ఏడాది 2,13,121 కేసులు నమోదుచేశామని వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే 17.59 శాతం సైబర్‌క్రైమ్ నేరాలు పెరిగాయని చెప్పారు. ఈ ఏడాదిలో జీరో ఎఫ్‌ఐఆర్‌లు 1,108 నమోదు చేశామన్నారు. 73 రేప్ కేసుల్లో 84 మందికి జీవిత ఖైదు పడిందని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే డ్రగ్స్ కేసులు 15.6 శాతం పెరిగాయన్నారు. 2023లో 25,260 కిలోల గంజాయి పట్టుబడిందని, 1240 గంజాయి మొక్కలు సీజ్ చేశామన్నారు. 2583 మందిని అరెస్టు చేశామని తెలిపారు. డ్రగ్స్‌పై పటిష్ఠ నిఘా కొనసాగుతున్నదని వెల్లడించారు. డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేశామన్నారు. 59 కేసుల్లో 182 మందిని అరెస్టు చేశామని తెలిపారు. 175 మంది రిపీటెడ్ డ్రగ్స్ పెడ్లర్స్‌పై పీడీయాక్ట్ నమోదుచేశామన్నారు. 12 మంది విదేశీ అఫెండర్స్‌ను అరెస్టు చేశామని, డ్రగ్స్ తీసుకుంటున్న 536 మందికి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1877 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదయ్యాయని చెప్పారు.

# ప్రమాణాలపై అవగాహన అవసరం: బీఐఎస్ సదస్సులో వక్తలు



హైదరాబాద్: భారతీయ ప్రమాణాలు, నాణ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విద్యా సంస్థల్లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) ఏర్పాటు చేసిన స్టాండర్డ్స్ క్లబ్బుల ద్వారా విస్తృత ప్రయోజనాలున్నాయని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణలోని పలు పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో బీఐఎస్ ఏర్పాటు చేసిన రెండురోజుల శిక్షణ సదస్సు శుక్రవారం హైదరాబాద్‌లో ముగిసింది. సదస్సు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా

సాంకేతిక విద్య బోర్డు కార్యదర్శి పుల్లయ్య, బీఐఎస్ సౌత్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యూఎస్‌పీ యాదవ్, సాంకేతిక విద్యాశాఖ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ ఏ. స్వామి హాజరయ్యారు. ఈ సమావేశంలో స్వామి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మెరుగైన భవితను అందించే ఇలాంటి కార్యక్రమంలో భాగమైనందుకు సంతోషంగా ఉందన్నారు. భారతీయ ప్రమాణాలు, నాణ్యతపై విద్యార్థి దశలోనే స్పష్టమైన అవగాహన కల్పించడం ద్వారా నాణ్యమైన సమాజం ఏర్పడుతుందని స్వామి అభిప్రాయపడ్డారు. అనంతరం బీఐఎస్ డీడీజీఎస్ యూఎస్‌పీ యాదవ్ మాట్లాడుతూ మన నిత్య జీవితంలో కీలక భూమిక వహిస్తున్న భారతీయ ప్రమాణాలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు బీఐఎస్ విస్తృత కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందులో భాగంగానే బీఐఎస్ స్టాండర్డ్స్ క్లబ్బులు విద్యార్థుల్లో కొత్త నైపుణ్యాల్ని రూపొందించేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు.

# చదువుల్లో అంతరాలు పోవాలి

## – ప్రభుత్వ బడులు నిలబడాలి: తెలంగాణ పౌరస్పందన వేదిక
## – విద్యారంగం 'ప్రైవేటు' చేతుల్లో ఉంది
## – ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 29: సర్కారు బడులు, బడ్జెట్ స్కూళ్లు, కార్పొరేట్ స్కూళ్ల పేరుతో విద్యలోకి చొరబడిన అంతరాలను తొలగించాలని తెలంగాణ పౌరస్పందన వేదిక కోరింది. రాష్ట్రంలో ఉచితంగా చదువు చెప్పే బడులతోపాటు రూ. 20 వేల ఉంచి రూ.6 లక్షల ఫీజు వసూలు చేస్తున్న స్కూళ్లు కూడా ఉన్నాయని వక్తులు పేర్కొన్నారు. ప్రభుత్వ బడులు నిలబడాలని, చదువులో ఈ అంతరాలు పోవాలని నినదించారు. తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పాఠశాల విద్యపై చర్చాగోష్టి నిర్వహించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ అమెరికాలో 91శాతం, చైనాలో 100 శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతున్నారని తెలిపారు. మన దగ్గర మాత్రం విద్యారంగం ప్రైవేటు చేతుల్లోకి వెళ్లిందని పేర్కొన్నారు. సర్కారు స్కూళ్లను బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వేదిక ప్రధాన కార్యదర్శి ఎం రాధేశ్యాం, లక్ష్మణ్‌రావు, మస్తాన్‌రావు, జితిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి సూచనలు

ప్రభుత్వ బడుల్లో 75–100 మంది విద్యార్థులుండాలి. తరగతికి ఒక టీచర్ ఉండాలి. ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడు, సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలి.

200కు పైగా విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలకు రెండు సెక్షన్లు, 400లకు పైగా ఉంటే మూడు సెక్షన్లు ఏర్పాటుచేయాలి.

# అన్నారం బ్యారేజీలో డిజైన్ లోపాలున్నాయ్



కరీంనగర్ జిల్లాలోని అన్నారం బ్యారేజీని మంత్రుల బృందం సందర్శించింది. బ్యారేజీకి బుంగలు పడ్డ చోటును మంత్రులు పరిశీలించారు. అన్నారం బ్యారేజీకి బుంగలు పడి ఇసుక బయటకు వస్తున్న ప్రాంతాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరిశీలించారు. ప్రాజెక్టు లో లోపాలన్ని మానవ తప్పిదాలే లోపాలపై నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా తో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అన్నారం బ్యారేజీలో డిజైన్ లోపాలున్నాయన్నారు. ఒక సమీక్ష నిర్వహించాము వారు నివేదిక ఇచ్చాక చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. మేము పరిశీలించిన తర్వాత కాంట్రాక్టర్ లోపాలు, విధాన పర లోపాలున్నాయని ఆయన తెలిపారు. కాళేశ్వరం పబ్లిక్ హియరింగ్ సమయంలో చెప్పాము అలా అంటే మాపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారని ఆయన పేర్కొన్నారు. పంప్ హౌస్ లు మునిగినప్పుడు నేను mla గా వెళ్తే నాకు అనుమతి ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఈరోజు అందరికీ చూసే అవకాశం కల్పించాము.. మా పాలనకి పారదర్శకత కి నిదర్శనం ఇది అని ఆయన వ్యాఖ్యానించారు. కాళేశ్వరం పై మా పార్టీ విధానం ఒకటే.. ప్రాణహిత చేవెళ్ల ని 35 వేల కోట్లతో నిర్మించాలి అనేది మా విధానం అన్నారు. కానీ ప్రాజెక్టు కట్టే పనిలో ఉండగా ప్రభుత్వం మారిందన్నారు. మా ప్లాన్ మార్చేసి.. ప్రాజెక్టు లొకేషన్ బీఆర్‌ఎస్ మార్చిందని అన్నారు. పదేళ్ళలో ఏం జరిగిందో అందరికి తెలుసునన్నారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లకు ఖర్చు పెరిగిందన్నారు. కాళేశ్వరం ప్రారంభం నుంచి మాకు అనుమానాలు ఉన్నాయన్నాయన్నారు.

# అమీర్ పేట మెట్రో స్టేషన్ లో గోల్డ్ ఏటీఎం ప్రారంభం




బంగారం ప్రియులకు గుడ్ న్యూస్ అనే చెప్పాలి. సాధారణంగా బంగారాన్ని ఎవ్వరైనా షాపుల్లో కొనుగోలు చేస్తుంటారు. షాపుల్లో కొనడానికి షాపుల వద్దకు వెళ్లే తీరిక కూడా కొంత మందికి ఉండదు. అలాంటి బంగారం ప్రియులకు ఇప్పుడు గోల్డ్ ఏటీఎం అందుబాటులోకి వచ్చింది. గోల్డ్ సిస్కా లిమిటెడ్ ఆధ్వర్యంలో అమీర్ పేట మెట్రో స్టేషన్ ప్రాంగణంలో గోల్డ్ ఏటీఎంను నిర్వాహకులు ప్రారంభించారు.

ముఖ్యంగా 0.5 గ్రాముల నుంచి 20 గ్రాముల వరకు బంగారాన్ని ఈ ఏటీఎం ల ద్వారా కొనుగోలు చేయవచ్చు. డెబిట్, క్రెడిట్ కార్డు లేదా యూపీఐ పేమెంట్ ద్వారా బంగారు, వెండి కాయిన్లను కొనుగోలు చేయవచ్చు. బ్యాంకులు ఏర్పాటు చేసిన ఏటీఎంలో డబ్బులు తీసుకున్న విధంగానే గోల్డ్ సిస్కా ఏటీఎంలో బంగారు, వెండి కాయిన్లు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. ఏటీఎం లలో నిర్దేశించిన విధంగానే లావాదేవి పూర్తయిన వెంటనే మనం ఎంచుకున్న బంగారం కాయిన్లు బయటికి వస్తాయి. ఈ అవకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోండి.

# సూర్య ఆరోగ్య సంస్థ సేవలు అనిర్వచనీయమన్న మేయర్



కంటేశ్వర్ : సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ఉర్దూ మీడియం స్కూల్ వెంగళరావు నగర్ లోని విద్యార్థులకు, నిజామాబాద్ నగర మేయర్ దండు నీతు కిరణ్ సహకారంతో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు మేయర్ దండు నీతూ కిరణ్ సహకారంతో ఉచితంగా కళ్ళ అద్దాలను , దంత సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించడం జరిగింది. మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ.. మానవ శరీరంలో కన్ను పన్ను అతి ముఖ్యమైనది అని ప్రతి ఒక్కరూ వీటి విషయంలో జాగ్రత్త వహించాల్సిందిగా విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య ఆరోగ్య సంస్థ సీఈవో సూర్య తేజ , సూర్య భగవాన్, సి ఓ ఓ రాజేంద్రకుమార్ విక్రమ్, వినోద్, ప్రశాంత్ అప్తలమిక్ శ్రీకాంత్, డాక్టర్ నితీష్ కుమార్ తిరుమల డెంటల్ కళాశాల సిబ్బంది మరియు స్కూల్ హెచ్ఎం భూమయ్య స్కూల్ చైర్మన్ ముక్తార్, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన విజయ్కాంత్ అంత్యక్రియలు



హైదరాబాద్ : కోలీవుడ్ సీనియర్ నటుడు, డీఎండీకే అధినేత కెప్టెన్ విజయ్‌కాంత్ అంత్యక్రియలు ముగిశాయి. తమిళనాడు కోయంబేడులోని పార్టీ ప్రధాన కార్యాలయ ఆవరణలో విజయ్కాంత్ కుటుంబసభ్యులు, అభిమానులు, సినీ ప్రముఖుల సమక్షంలో సంప్రదాయాల ప్రకారం అంతిమ సంస్కారాలు పూర్తయ్యాయి. అంతకుముందు పార్టీ కార్యాలయంలో ఉంచిన విజయకాంత్ పార్థివదేహాన్ని చెన్నైలోని తీవు తిడల్కు తరలించి ప్రజల సందర్శనార్థం ఉంచారు. అనంతరం తీవు తిడల్ నుంచి డీఎండీకే పార్టీ కార్యాలయం కు తరలించి పార్టీ కార్యాలయ ఆవరణలోనే అంత్య క్రియలు నిర్వహించారు. ఇక కుటుంబసభ్యులు, పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొని విజయకాంత్కు కడసారి వీడ్కోలు పలికారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విజయకాంత్ గురువారం(డిసెంబర్ 28) కన్నుమూసిన విషయం తెలిసిందే. శ్వాస సంబంధిత సమస్యతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని మియోట్ దవాఖానలో చేరగా.. కొవిడ్ నిర్ధారణ అయింది. ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుం డటంతో వెంటిలేటర్పై ఉంచి చికిత్స అందిస్తుండగా.. విజయకాంత్ తుదిశ్వాస విడిచారు. నటుడిగా, రాజకీయవేత్తగా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న విజయ్ కాంత్ మృతి పట్ల యావత్ తమిళ ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు శోకసంద్రంలో మునిగి పోయారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## – కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు..
## – పకడ్బందీగా సభలు నిర్వహించాలని అధికారులకు ఆదేశం..



డిచ్ పల్లి: అర్హులైన వారికి ఆరు గ్యారంటీల ద్వారా లబ్ది చేకూరుస్తూ, ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. డిచ్ పల్లి మండలం లోని ధర్మారం(బి) లో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉంచిన అప్లికేషన్లు, వారి వద్ద నుండి స్వీకరిస్తున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అభయ హస్తం క్రింద అర్హులైన లబ్ధిదారుల నుండి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించాలని, దరఖాస్తులను పూరించే విషయంలో ప్రజలకు సహకారం అందించాలని సూచించారు. షామియానా, మంచినీటి సౌకర్యం కల్పించడం, దరఖాస్తులు నింపడానికి ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లు, దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా పాలన సభలలో దరఖాస్తులు సమర్పించేందుకు వస్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఏ చిన్న ఫిర్యాదుకు సైతం ఆస్కారం ఇవ్వకుండా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని హితవు పలికారు. సభకు హాజరయ్యే వారి సంఖ్య ఎక్కువగా ఉన్న పక్షంలో అందుకు అనుగుణంగా కౌంటర్ల సంఖ్యను పెంచాలని, సరిపడా దరఖాస్తులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.

ఎవరు కూడా మీ సేవ సెంటర్ లు, జిరాక్స్ సెంటర్ల నుండి డబ్బులను వెచ్చించి దరఖాస్తులు కొనుగోలు చేయకూడదని, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మెప్మా ఆర్.పీల ద్వారా ప్రతి నివాస ప్రాంతంలో దరఖాస్తులను పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజాపాలన సభలలోనూ వీటిని ఉచితంగా అందించడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని పథకాలకు కుటుంబం నుండి ఒకే దరఖాస్తు ఇస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. గ్రామ సభల వద్ద హెల్ప్ డెస్క్ లు అవసరం మేర పెంచాలని, ఒకవేళ ఏదేని కారణాల వల్ల గ్రామ సభ రోజు దరఖాస్తు చేయని వారు జనవరి 6 లోగా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తును అందజేయవచ్చని, దరఖాస్తులు సమర్పించిన వారికి తప్పక రసీదు ఇవ్వాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట మెప్మా పీ.డీ రాజేందర్, తహసిల్దార్ రాజేందర్, ఎంపిడిఓ టీవీఎస్ గోపి బాబు,ఎంపిఓ శ్రీనివాస్ గౌడ్ తో పాటు అదికారులు తదితరులు, సర్పంచ్ పత్తి మమత అనంద్ఉన్నారు.

# యూనివర్సిటీలో 'సాక' గ్రంథావిష్కరణ



డిచ్ పల్లి : తెలంగాణ యూనివర్సిటీ లోని ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలోని సెమినార్ హాల్ లో శుక్రవారం జంబూ సాహితీ వేదిక, తెలుగు అధ్యయనశాఖ సంయుక్త ఆధ్వర్యంలో దళిత కథా వార్షిక 2022 "సాక" గ్రంథావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆవిష్కర్త, ముఖ్య అతిథిగా తెలుగు అధ్యయనశాఖ ప్రొఫెసర్ డాక్టర్ పి. కనకయ్య పుస్తకాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రముఖ కథా రచయిత గుడిపల్లి నిరంజన్, విశిష్ట అతిథులుగా ప్రముఖ సాహిత్య విమర్శకులు, పరిశోధకులు డాక్టర్. సంగిశెట్టి శ్రీనివాస్, డాక్టర్. కోయి కోటేశ్వర రావు,అతిథులుగా డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ & బి ఒ ఎస్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ డాక్టర్ వి. త్రివేణి, విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ కె. లావణ్య, సాక సంపాదకులు డాక్టర్. సిద్దెంకి యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ పి. కనకయ్య మాట్లాడుతూ ఎవరి అస్తిత్వ చైతన్యాన్ని వారు మాత్రమే రికార్ట్ చేసుకొంటే నిష్పక్ష పాతంగా, స్వచ్ఛంగా ఉంటుందన్నారు. నేడు వివిధ అణగారిన వర్గాలు వాళ్ల వాళ్ల సాహిత్యాన్ని ప్రచురిస్తున్నారని పేర్కొన్నారు.అందులో దళిత కథా వార్షిక "సాక" నిలుస్తుందని అన్నారు. డాక్టర్. కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ సింహాలు తమ చరిత్ర తాము రాసుకోక పోతే వేటగాడు చెప్పిన పిట్ట కథలే చరిత్ర అయ్యే ప్రమాదం ఉందన్నారు.డాక్టర్. సంగిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సాక గ్రంథంలో గల వివిధ కథలపై వివరించారు.ఈ సందర్భంగా సిద్దెంకి యాదగిరి, గుడిపల్లి నిరంజన్ తాము రాసిన బోధ, గుండె నిండా జీలుబండ కథల్లో గల విభిన్న సామాజికాశాలను వివరించారు. ప్రముఖ రచయిత నక్కా విజయరామరాజు తన కథల్లోని విశేషాలను తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ వి. త్రివేణి మాట్లాడుతూ సాహిత్యాన్ని రికార్డ్ చేయవలసిన అవసరం ఎందుకు అనే విషయాన్ని ప్రస్తావించారు. ప్రొఫెసర్ కె. లావణ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో స్ఫూర్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర విభాగాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి ప్రజలు మోసపోవద్దు

## – జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి

రామారెడ్డి తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రజల నుండి స్వీకరిస్తున్న దరఖాస్తుల్లో, ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం స్వచ్ఛందంగా 6 గ్యారంటీలను అమలు చేయనున్నదని శుక్రవారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని రెడ్డిపేట్, రామారెడ్డి లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజా సమస్యలపై కేంద్రాల వద్ద ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకున్న ప్రతి సమస్యపై కేంద్రాల వద్ద అధికారులకు వినతి పత్రం అందించవచ్చని సూచించారు. స్థానిక ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్లూరి రగోతం రెడ్డి, కిషన్ యాదవ్, రాజయ్య, కుమ్మరి శంకర్,బీజేపీ నాయకులు గోపు గంగారాం, పంచాయతీ కార్యదర్శులు అరవింద్ రెడ్డి, నరేష్, రవి, రాములు, అంగన్వాడి టీచర్లు పద్మజ, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

# నీరున్నా.. గొంతెండాల్సిందేనా?



అనంతపురం: : పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తెచ్చుకుంటు న్నారు. కొందరు బిందెకు రూ.10 చెల్లిస్తున్నారు. నలుగురు సభ్యులున్న కుటుంబం రోజుకు సగటున రూ.50 ఖర్చు చేస్తోంది. ఎండాకాలం ప్రారంభం కాకముందే సమస్య జటిలంగా మారడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. శ్రీరామిరెడ్డి పథకం ద్వారా పెన్నహోబి లం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి మడకశిర, పరిగి ప్రాంతాల్లోని సుమారు 200 గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. గుడిబండ మండ లంలోని పంపుహౌస్‌లో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురికావడంతో ఆయా గ్రామాలకు రెండు వారాల నుంచి నీరు రావడం లేదు. దీంతో బిందె రూ.10 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో శ్రీసత్యసాయి పథకం ద్వారా 600 పంచాయతీలకు తాగునీరు అందిస్తున్నారు. గతేడాది నవంబరులో వరదలకు పైపులైన్లు కొట్టుకుపోవడంతో పుట్టపర్తి నియోజకవర్గంలోని 63 గ్రామాలకు సరఫరా నిలిచిపోయింది. బుక్కపట్నం, కొత్తచెరువు, పుట్టపర్తి గ్రామీణ మండలాల పరిధిలోని గ్రామాల్లో స్థానిక పథకాలపైనే ఆధారపడుతున్నారు. పథకం కింద పనిచేసే 550 మంది కార్మికులకు నాలుగు నెలల జీతం రాలేదు. రూ.6 కోట్ల మేర చెల్లించాల్సి ఉంది. నిర్వహణ బాధ్యతల నుంచి ఎల్‌అండ్‌టీ తప్పుకున్న తర్వాత పరిస్థితి అధ్వానంగా మారింది. ఉరవకొండ నియోజకవర్గంలో 40 గ్రామాలకు తాగునీటి సరఫరాలో సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి అధికారులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. ఉరవకొండ పంచాయతీలో 5 రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారు. మండల పరిధిలోని వెలిగొండ గ్రామానికి 15 రోజుల నుంచి నీరు రావడం లేదు. రాయదుర్గం పట్టణానికి హెచ్చెల్సీ నుంచి సరఫరా చేస్తున్నారు. కణేకల్లులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నీటిని నింపి పురపాలికకు ఇస్తున్నారు. మోటార్లు మరమ్మతుకు గురికావడంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పూర్తిస్థాయిలో నింపలేదు. వాల్మీకినగర్, సిద్ధేశ్వరనగర్, పైతోట, హిమాయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఎద్దడి నెలకొంది. డి.హీరేహాళ్ మండలంలో స్థానిక పథకాలు ప్రజల దాహార్తిని తీర్చడం లేదు. గతేడాది వేదవతిలో వరదల కారణంగా పైపులైన్లు కొట్టుకుపోయాయి. వాటిని శాశ్వతంగా పునరుద్ధరించలేదు. తాత్కాలిక మరమ్మతులకు రూ.50 లక్షలు ఖర్చు చేయగా ఇప్పటివరకు బిల్లులు రాలేదు. గతంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన వారికి రూ.6 కోట్ల చెల్లించాల్సి వస్తోంది. దీంతో పనులు చేపట్టడానికి ముందుకు రావడం లేదు. శ్రీరామిరెడ్డి పథకానికి సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. మరమ్మతులు పూర్తి చేసి పునరుద్ధరిస్తాం. ఇప్పటికైతే జిల్లాలో నీటిఎద్దడి లేదు. ఆయా చోట్ల స్థానిక పథకాల ద్వారా అందిస్తున్నాం. పెండింగ్ బిల్లులపై ప్రభుత్వానికి నివేదించాం. శ్రీసత్యసాయి పథకం కార్మికులకు త్వరలోనే జీతాలు చెల్లిస్తాం.

# నిధులున్నా.. నిష్ప్రయోజనం

## బిల్లుల అప్‌లోడ్‌కు ముగిసిన గడువు

## సాంకేతిక కారణాలతో దాటవేత



హిందూపురం:మున్సిపాలిటీలకు రాజ్యాంగబద్ధంగా విధులు, నిధులు కేటాయించారు. వీటిపై సర్వాధికారం స్థానిక సంస్థలదే. వీటిపై రాష్ట్ర ప్రభుత్వం పెత్తనంతో మున్సిపాలిటీలు అల్లాడుతున్నాయి. నిధులు జమ చేసే అధికారాన్ని సీఎఫ్‌ఎంఎస్ పేరుతో ప్రభుత్వం తన చేతిలోకి తీసుకొంది. ఫలితంగా మున్సిపల్ ఖా తాల్లో నిధులు దండిగా ఉన్నా ఇవ్వలేని దుస్థితి నెలకొంది. అభివృద్ధి పనులు చేసిన గుత్తేదారులు అప్పుల పాలవుతున్నారు. హిందూపురం మున్సిపల్ ఖజానాలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.15 కోట్లు ఉన్నాయి. పట్టణంలో ఆస్తి, ఖాళీ జాగా, ఇతరత్రా పన్నుల రూపంలో రూ.4.5 కోట్ల జమ అయింది. ప్రస్తుతం మున్సిపాలిటీ ఖాతాలో దాదాపుగా రూ.20 కోట్లు ఉన్నాయి. నిధులు పుష్కలంగా ఉండటంతో గుత్తేదారులు పనులు చేశారు. ఈ నిధులతో పలు కాలనీల్లో మురుగు కాలువలు, రహదారుల నిర్మాణం చేపట్టారు. దాదాపు రూ.10 కోట్ల వి లువైన పనులు చేశారు. వీటిలో సాధారణ నిధులతో చేసిన పనులకు సంబంధించి రూ.3.13 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేసిన పనులు రూ.2.6 కోట్ల బిల్లులను 5 నెలల కిందటే సీఎఫ్‌ఎంఎస్‌లో అప్‌లోడ్ చేశారు. వాటికి బిల్లుల చెల్లింపు జరగలేదు. బిల్లుల అప్‌లోడ్‌కు నూతన సాఫ్ట్‌వేర్‌ను తీసుకొస్తున్నామని చెప్పి.. గత 5 నెలలుగా సాంకేతిక కారణాలతో బిల్లులను సీఎఫ్‌ఎంఎస్‌లోకి అప్‌లోడ్ కాకుండా చేశారు. ఇలా చేయడంతో మున్సిపాలిటీలో దాదాపు రూ.4 కోట్లు బిల్లు లు అప్‌లోడ్ కాకుండా నిలిచిపోయాయి. ఈ సమస్యను మున్సిపల్ అధికారులు పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో ఈ ఆర్థిక సంవత్సరంలో బిల్లులు ఏవైనా సరే ఫిబ్రవరి 15వ తేదీలోపు ఆన్‌లైన్ చేయాలని వారం రోజుల కిందట ఆదేశాలు వచ్చాయి. మున్సిపల్ అధికారులు రాత్రింబవళ్లు శ్రమించినా సాఫ్ట్‌వేర్‌లో సాంకేతిక సమస్యలు తీరలేదు. బిల్లులు అప్‌లోడ్ కాలేదు. రాత్రి 11 గంటల వరకు ఒక్క బిల్లు అప్‌లోడ్ కాలేదు. గడువు ముగిసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇంతే. అప్పులు చేసి పనులు చేసిన గుత్తేదా రులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే పనులు నిలిపివేశారు. మున్సి పల్ ఖజానాలో నిధులు ఉన్నా, అభివృద్ధి జరగని దుస్థితి పట్టణాల్లో నెలకొంది. గుత్తేదారులు చేసిన పనుల వివరాలను ఎం బుక్‌లో నమోదు చేసి బిల్లుల ను అప్‌లోడ్ చేస్తున్నాం. మంజూరు ప్రభుత్వం చేతిలో ఉ ంటుంది. కొన్ని నెలలుగా సీఎఫ్‌ఎంఎస్‌లో సాంకే తిక కారణాలతో ఇబ్బందులు ఉన్న మాట నిజమే. బిల్లుల అప్‌లోడ్‌కు మరింత గడువు పెంచాలని ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

# రూ. లక్షలు వెచ్చించారు.. మూలన పడేశారు!

## వినియోగంలోకి రాని రక్తపరీక్ష యంత్రాలు




కళ్యాణదుర్గం: సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో రక్త పరీక్షలతోపాటు రక్తాన్ని నిల్వ చేసేందుకు ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి యంత్రాలు, పరికరాలు అందించింది. వాటిని పెట్టెల్లోనే భద్రంగా ఉంచారు. ప్రస్తుతం ఆ పెట్టెలకు చెదలు పడుతున్నాయి. ఫలితంగా యంత్ర పరికరాలు పాడైపోయే అవకాశం ఉంది. అనం తపురం జిల్లాలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం, శింగనమల, ఉరవకొండ, గుత్తి, కణేకల్లు, కొనకొండ్ల, పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రాలకు ఈ యంత్రాలు గతేడాది సెప్టెంబరులో వచ్చాయి. వాటిని ఏర్పాటు చేసేందుకు కొన్నిచోట్ల గదుల కొరత ఉండగా.. మరికొన్నిచోట్ల కొత్త భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. దీంతో యంత్రాలు ఉన్నా.. నిరుపయోగంగా మారాయి. ప్రతి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఐదు రక్తగ్రూపులకు సంబంధించి రక్తాన్ని నిల్వ చేసుకోవాల్సి ఉంటుంది. వాటిని భద్రపరిచే గదుల్లో ఫ్రిడ్జ్‌లు ఉన్నా.. ఏసీలు లేవు. దీనికితోడు రక్తపరీక్ష చేసే యంత్రాలు వచ్చినా వాటిని ఏర్పాటు చేయలేకపోయారు. యంత్రాలను సరఫరా చేసిన సంస్థ ప్రతినిధులు వచ్చి ఏర్పాటు చేయాల్సి ఉందని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. పెట్టెలకు చెదలు పట్టడంతో సిబ్బంది గమనించి శుభ్రం చేయించారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి డీసీహెచ్‌ఎస్ కృష్ణవేణిని వివరణ కోరగా ప్రతి సామాజిక కేంద్రంలో ఐదు రక్తగ్రూప్‌లకు సంబం ధించి రక్తం అందుబాటులో ఉ ండాల్సి ఉంది. ఇప్పటికే వాటికి సంబం ధించి ఫ్రిడ్జ్‌లు ఏర్పాటు చేశాం. ఏసీలు లేవు. రక్తపరీక్ష యంత్రాలు ఆస్పత్రు లకు చేరాయి. వాటిని సదరు సంస్థ వారు వచ్చి ఇన్‌స్టాల్ చేసి వాటి గురించి తెలియజేయాల్సి ఉంది. త్వరలోనే వాటిని వినియోగంలోకి తీసుకొచ్చేలా చూస్తాం.

## రెడ్డిగూడెం ఎస్ఐపై విచారణకు కోర్టు ఆదేశం

ఎన్టీఆర్ జిల్లా: రెడ్డిగూడెం ఎస్ఐ పై విచారణకు మైలవరం కోర్టు ఆదేశించింది. మేజర్లు అయిన వారు ప్రేమించుకుని పెళ్ళి చేసుకుంటే వారి కుటుంబాన్ని ఎస్ఐ పోలీస్ స్టేషన్‌కు పిలిచి అనుచితంగా ప్రవర్తించారని బాధిత కుటుంబం మైలవరం కోర్టును ఆశ్రయించింది.

దీనిపై స్పందించిన న్యాయస్థానం... రెడ్డిగూడెం ఎస్ఐ ఆనంద్ కుమార్‌పై విచారణ చేపట్టి రిపోర్టును సమర్పించాలని మైలవరం ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు సీఐని ఆదేశించింది. ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలం, సీతారాంపురం గ్రామంలో నీలిమ, జనార్దన్ దంపతుల కుటుంబం నివాసముంటుంది. అదే గ్రామంలో ఉంటున్న ప్రత్యూష అనే యువతిని జనార్దన్ చిన్న కుమారుడు పృథ్వీ ప్రేమించాడు. వారి ప్రేమను ప్రత్యూష తల్లిదండ్రులు నిరాకరించారు. దీంతో ప్రేమికులు పృథ్వీ, ప్రత్యూష ఎవరికీ చెప్పకుండా గత నెల 29న పెళ్ళి చేసుకోడానికి ఇంట్లో నుంచి వెళ్ళిపోయారు. ఇది గమనించిన ప్రత్యూష తల్లిదండ్రులు రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఒడిసి పట్టమంటే విడిచి పెట్టేస్తున్నారు

## నీళ్లున్నా ప్రాజెక్టు కట్టుకోలేని దుస్థితి

## స్తంభించిన రాజోలిబండ కుడి కాలువ పథకం పనులు

## దీనికి తుంగభద్ర నుంచి 4 టీఎంసీల కేటాయింపులు



కర్నూలు :తుంగభద్ర నదికి సమీప ప్రాంతాలవి. అతివృష్టి, అనావృష్టి బాధిత పల్లెలవి. నీటి వసతి కల్పిస్తే చక్కని పంటలు పండే నేలలే అవి. ప్రభుత్వ చిత్తశుద్ధి లేక సాగు, తాగునీటికి అల్లాడుతున్నాయి. రాజోలిబండ కుడి కాలువ పథకం కింద కర్నూలు జిల్లాలోని పది మండ లాలకు సాగునీటి వసతి కల్పించే ఆస్కారముంది. ఈ పథకం పూర్తయితే మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లోని 40 వేల ఎకరా లు సస్యశ్యామలం అవుతాయి. కృష్ణా ట్రైబ్యునల్ ఈ పథకానికి 4 టీఎంసీల నీటిని కేటాయించింది. తుంగభద్ర డ్యాంకు దిగువన 120 కి.మీ దూరంలో రాజోలిబండ మళ్లింపు ఆనకట్ట ఉంది. అక్కడి నుంచి నీటిని కొంతమేర గ్రావిటీతో, మరికొంత ఎత్తిపోతల సాయంతో ఆయకట్టుకు అందించే పథకానికి తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.1,985.42 కోట్ల అంచనా వ్యయంతో పాలనామోదం ఇచ్చారు. 2019 జనవరిలో టెండర్లు పిలిచారు. ఈ పనులను రూ.1,631.34 కోట్ల వ్యయంతో నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ చేజిక్కించుకుంది. ఒప్పందమూ కుదిరింది. ఇప్పటికే పథకం అందుబాటులోకి రావాల్సి ఉన్నా వైకాపా ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో అడుగు ముందుకు పడటంలేదు. ఇంతవరకు సుమారు రూ.13 కోట్ల విలువైన పనులే జరిగాయి. కొంతమేర చేశారు. గేట్లకు తలుపుల బిగింపు, కాలువకు అనుసంధానం పూర్తిచేయాలి. 46 కి.మీ మేర ప్రధాన కాలువ తవ్వకానికి భూసేకరణ పాక్షికంగా జరిగింది. రెండు జలాశయాలకు నీటిని మళ్లించేలా పైపులైను వేసేందుకు చేపట్టిన భూసేకరణ కొలిక్కిరాలేదు. ప్రధాన కాలువకు 1,387.47 ఎకరాలు, పంపుహౌస్‌లు, పైపులైన్ల ఏర్పాటుకు 167.236 ఎకరాలు, జలాశయాల నిర్మాణానికి 2,290 ఎకరాలు, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణానికి 2,025 ఎకరాల భూమి అవసరం.

# జేవీవీ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు




కావలి: జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా జేవీవీ ఆధ్వర్యంలో పట్టణ రెడ్‌క్రాస్ భవనంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు జరిగాయి. పట్టణ పరిధిలోని పాఠశాలల నుంచి దాదాపు 170మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేవీవీ పట్టణ శాఖ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు తదుపరి శాస్త్రీయ నృత్య పోటీలు జరుగుతా యన్నారు. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ఒక్కో పాఠశాల నుంచి ఇద్దరికి మాత్రమే అవకాశముంటుందని జేవీవీ మహిళా నేత సీ శారద తెలిపారు. పాల్గొనే విద్యార్థులు పూర్తి వేషధారణతో రావాలని కోరారు. కార్యక్రమంలో జేవీవీ బాధ్యులు ఖాదర్‌బాష, హరనాథ్, కె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అతీగతీ లేని లైనింగ్ పనులు!



గుంతకల్లు,:సరైన లైనింగ్ లేపోవటంతో గుత్తి ఉపకాలువ పాడైపోతోంది. దీని ఆధునికీకరణ, వంతెనల విస్తరణ, పిల్ల కాలువల రిపేర్లు తదితర పనులను చేపట్టడానికి తుంగభద్ర ఎగువకాలువ గుంతకల్లు డి విజన్ ఇంజినీర్లు ఆరునెలల కిందట ప్రభుత్వానికి రూ.70 కోట్లు కేటాయించాలని నివేదించారు. ఉన్నతా ధికారులు నిధులను విడుదల చేయకుండా నివేదికలను మూలనపడేశారు. రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వం కనీసం కాలువలను రిపేర్లు చేయడానికి, కాలువకు పడిన రంధ్రాలను మరమ్మతులు చే య డానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. గుంతకల్లులోని డివిజన్ కార్యాలయం ఆవరణ పిచ్చిమొక్కలతో నిండిపోయి పాములు కార్యాలయంలోకి వస్తుండటంతో.. కార్యాలయం పరిసరాలను శుభ్రం చేయడానికి కూడా డివిజన్‌లో డబ్బులు లేక సిబ్బంది రూ.5 వేల వరకు చందాలు వేసుకుని శుభ్రం చేసుకున్నారు. డివిజన్‌లో పనిచేస్తున్న 30 మంది సిబ్బందికి ప్రభుత్వం ప్రతి నెలా రూ.20 లక్షల దాకా జీతాలు చెల్లిస్తున్నా.. పనులు చేయడానికి మాత్రం నిధులను కేటాయించడంలేదు. తుంగభద్ర ఎగువ కాలువకు చెందిన నీరే కాకుండా హంద్రీనీవా నీరు ప్రవహించే గుత్తి ఉపకాలువ గత 15 సంవత్సరాల నుంచి మరమ్మతులు చేయకపోవటంతో కాలువ మట్టితో నిండిపోతోంది. పట్టణానికి చెందిన మురుగునీరు కాలువ నీటిలో కలుస్తుండటంతో కలుషితమవుతోంది.గుంతకల్లులోని డివిజన్ కార్యాలయం ఆవరణ పిచ్చిమొ క్కలతో నిండిపోయి పాములు కార్యాలయంలోకి వస్తుండటంతో.. కార్యాలయం పరిసరాలను శుభ్రం చేయడానికి కూడా డివిజన్‌లో డబ్బులు లేక సిబ్బంది రూ.5 వేల వరకు చందాలు వేసుకుని శుభ్రం చేసుకున్నారు. కాలువ మొత్తం మొత్తం పొడవు 23 కి.మీ.లు. దీనిలో 210 క్యూసెక్కుల నీరు ప్రవహించాలి. ప్రస్తుతం రైల్వే మోరీల కిందనున్న ట్రఫ్‌ను విస్తరించక పోవడమే కాకుండా కాలువను మరమ్మతు చేయకపోవడంతో కాలువలో 110 క్యూసెక్కులకు మించి నీరు ప్రవహించడం లేదు. దీంతో రైతులు నష్టపోతున్నారు. కాలువ కింద 16,271 ఎకరాల ఆయకట్టు ఉంది. ఏ రోజు కూడా సాగునీరు మూడు వేల ఎకరాల ఆయకట్టుకు మించి అం దటం లేదు. దీంతో ఎక్కువ మంది రైతులు వర్షంపై ఆధారపడాల్సి వస్తోంది. తుంగభద్ర నీరు కాలువకు సరఫరా కావడంలేదు. హంద్రీనీవా నీటిని కాలువకు కేటాయించాలని ఇంజినీర్లు ప్రభుత్వానికి నివేదించారు. దీనికి ఉ న్నతాధికారులు అంగీకరించకుండా నివేదికలను మూలనపడేశారు. కాలువను విస్తరించి, లైనింగ్ పనులను పూర్తిచేస్తే ఆయకట్టుకు నీరు లభించే అవకాశం ఉంది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో గుత్తి ఉపకాలువకు తుంగభద్ర నీటిని కానీ, హంద్రీనీవా నీటిని సరఫరాచేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. గుత్తి ఉపకాలువ ఆధునికీకరణ కోసం రూ.70 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి నివేదించామని సంబంధిత అధికారులు చెప్పారు. గుత్తి కాలువ కింద ఉన్న ఆయకట్టును హంద్రీనీవా ఆయకట్టుగా మార్చడానికి ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేస్తే.. కాలువ ఆధునికీకరణకు నిధులను కేటాయిస్తామని ఉన్నతాధికారులు స్పష్టం చేశారని చెప్పారు. కాలువ విస్తరణ, రైల్వే మోరీల కింద ట్రఫ్ (సిమెంటు కాలువ)ను వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు.

# ప్రజలు పథకాలు అడుగుతున్నారు.. పత్రాలు కాదు

## జగదీశ్ రెడ్డి



సూర్యాపేట: కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీల అమలు చేతకాక అయోమయంలో పడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. అడ్డగోలు హామీలిచ్చి ప్రజాపాలన పేరుతో తప్పించుకు నేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో ఏ అప్లికేషన్లు లేకుండా లబ్దిదారులను ఎంపిక చేశామన్నారు. సూర్యాపేట లో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ హయాంలో దళారి వ్యవస్థ లేకుండా ఆన్‌లైన్ విధానం పెట్టామని తెలిపారు. ఆరు గ్యారంటీల దరఖాస్తు ఫారాలు అసంబద్ధంగా ఉన్నాయని చెప్పారు. కౌలు రైతులను పాసు పుస్తకం నంబర్లు అడుగుతున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులను ప్రజలు పథకాలు అడుగుతున్నారని, పత్రాలు కాదని ఆగ్రహం వ్యక్తంచేశారు. పత్రాల డ్రామాలు ఎక్కువకాలం సాగవన్నారు. తెలంగాణ ప్రజలు మీ మోసాలు ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నారని, హామీలు అమలు చేయలేకపోతే ప్రజలు వెంటపడి తరుముతారని హెచ్చరించారు.

# ఇదోరకం దందా.. అక్రమార్కులకు అండా



రాజోలు:రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లో గోదావరి, సముద్రతీరంలోని ఇసుకతిన్నెలను వదలకుండా అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారు. అధికారులు దాడులు చేసినా షారామాములే అన్నట్టుగా ఈ ఇసుకాసురులు వ్యవహరిస్తున్నారు. అటు రాజోలు, ఇటు పి.గన్నవరం నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఇసుకదందా యథేచ్ఛగా నడుస్తోంది. ప్రకృతి విపత్తుల నుంచి తీరాన్ని రక్షించే ఇసుక తిన్నెలను ఇసుకాసురులు భక్షించేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకతవ్వకాలు చేస్తున్నారు. దీంతో తీరం వెంట ఉన్న పచ్చని పొలాలకు ఉప్పునీరు చేరి బీడు భూములుగా మారుతున్నాయి. ఈ ఇసు క అక్రమదందాకు కొందరు అధికారులు అండగా ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రాజోలు నియోజకవర్గ పరిధిలోని అంతర్వేది నుంచి కరవాక వరకు 30 కిలోమీటర్ల మేర తీరం విస్తరించి ఉంది. ఒకప్పుడు సముద్రం చూడాలంటే ఇసుకతిన్నెలు ఎక్కి చూడాల్సి వచ్చేది. ప్రస్తుతం తీరం కంటే సముద్రమే ఎత్తులో కనిపించే పరిస్థితికి చేరింది. మలికిపురం మండలంలోని తూర్పుపాలెం తీరంలో ఇసుక యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. దీంతో తీరం వెంట ఉన్న గ్రామాల ప్రజలు ఆందోళనలకు గురవుతున్నారు. రాత్రులు ప్రారంభిస్తున్న తవ్వకాలు తెల్లవారుజాము వరకు అడ్డూఅదుపు లేకుండా ట్రాక్టర్లపై తరలించేస్తున్నారు. సీఆర్‌జడ్ పరిధిలో అరకిలోమీటర్‌లోపు ఎలాంటి చెరువుల తవ్వకాలు జరపకూడదనే ఆదేశాలు అక్రమార్కులకు పట్టడం లేదు. దీంతో సముద్ర పోటు సమయంలో స్థానిక తవ్వకాల ద్వారా నీరు గ్రామాల్లోకి చేరి పచ్చని పొలాలన్నీ చౌడుబారుతున్నాయి. స్థానికంగా ఉన్న ఉద్యాన పంటలు మాడిపోతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇసుక తవ్వకాలపై అధికారులు అనేక సార్లు దాడులు చేసినా పరిస్థితి ఏమాత్రం మారటంలేదు. ఏడాదిగా సాగుతున్న ఈ తవ్వకాలపై పలుమారు రెవెన్యూ, పోలీసులు దాడి చేస్తున్నా సమయంలో మాత్రం కొద్దిరోజులు నిలిపివేసి మళ్లీ ఆ దందాను ప్రారంభిస్తున్నారు. శంకరగుప్తం, అడవిపాలెం గ్రామాల్లో అనుమతులు లేకుండా తీరం నుంచి తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను ఇటీవల ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్నా స్థానికంగా తవ్వకాలు ఆగడంలేదు. పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని రైల్వే పనుల ప్రాంతంలోని తువ్వఇసుక, మట్టి యథేచ్ఛగా తరలిస్తున్నా సంబధిత అధికారులు కంటికి కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది. కోటిపల్లివైపు నుంచి గోదావరిలో మండలంలోని శానపల్లిలంక గ్రామం ఏటుగట్టువరకు రైల్వేలైను నిర్మాణంలో భాగంగా మొదటిదశ స్తంభాల నిర్మాణ పనులు పూర్తయ్యాయి..ఈ సమయంలో అక్కడ గోదావరి నుంచి వెలికితీసిన గుట్టలు వేసిన ఇసుక, స్తంభాలు నిర్మాణంలో భాగంగా వచ్చిన మట్టిగుట్టలు ఉన్నాయి. రైల్వే అధికారులు తమపనులు పూర్తయిన తరువాత నిర్మాణ సామగ్రిని మరోచోట కు తరలించారు. దీంతో ఇక్కడ ఎవరూ కాపలా లేకపోవడంతో అక్రమార్కులు కన్ను అక్కడున్న ఇసుక, మట్టిగుట్టలపై పడింది. ఈ నేపథ్యంలో గత కొంతకాలంగా రాత్రి సమయంలో జేసీబీల సహా యంతో గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్ల ద్వారా తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. పలుమార్లు మట్టిరవాణా చేస్తున్న వాహనాలను పట్టుకున్నా ఎటువంటి చర్యలుతీసుకోకుండా వదిలివేయడంతో అక్రమార్కులకు వరంగా మారింది. స్తంభాల సమీపంలో తవ్వకాలు చేపట్టడంతో వరదల సమ యంలో మరింత గుంతలు ఏర్పడి రైల్వేలైను స్తంభాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. ఇటీవల కంకర మట్టికలిసిన తువ్వను తరలిస్తోన్న రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## టీమిండియాకు బిగ్ షాక్..
# ఐదో స్థానానికి పడిపోయిన ర్యాంక్?

ప్రస్తుతం భారత జట్టు సౌత్ఆఫ్రికా పర్యటనలో ఉంది. ఇక ఈ పర్యటనలో భాగంగా ప్రస్తుతం టెస్టు సిరీస్ ఆడుతుంది అన్న విషయం తెలిసిందే. డిసెంబర్ 26వ తేదీ నుంచి ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభమైంది. అయితే ఇక ఇప్పటికే వన్డే సిరీస్లో సఫారీ జట్టును సొంత గడ్డ మీదే మట్టి కరిపించి సిరీస్ ను కైవసం చేసుకున్న భారత జట్టు ఇక టెస్ట్ ఫార్మాట్లో కూడా ఇదే రీతిలో సత్తా చాటుతుంది అని అందరూ అనుకున్నారు. కానీ ఊహించని రీతిలో భారత జట్టుకు మొదటి మ్యాచ్ లోనే చేదు అనుభవం ఎదురయింది. ఏకంగా భారత జట్టు బాగా రాణిస్తుంది అనుకుంటే ఎక్కడ సౌత్ ఆఫ్రికాకు పోటీ ఇవ్వలేకపోయింది. దీంతో మొదటి మ్యాచ్ లో ఘోర పరాభవాన్ని చూసింది అని చెప్పాలి. 31 పరుగులతో పాటు ఒక ఇన్నింగ్స్ తేడాతో విజయం సాధించగలిగింది సౌత్ ఆఫ్రికా. దీంతో ఇక సౌత్ ఆఫ్రికా గడ్డపై టెస్టు సిరీస్లో విజయం సాధించాలి అనే కలలుగన్న భారత్ కి కలగానే మిగిలిపోయింది అని చెప్పాలి. ఈ క్రమంలోనే భారత జట్టు ప్రదర్శన పై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తూ ఉన్నాయి. భారత బ్యాటింగ్ విభాగం ఎక్కడ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు అంటూ ఎంతో మంది క్రికెట్ విశ్లేషకులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉన్నారు. అయితే ఇటీవలే సౌత్ ఆఫ్రికా చేతిలో పరాభవాన్ని చవిచూస్తున్న



టీమిండియాకు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ పాయింట్ల పట్టికలో కూడా ఊహించని షాక్ తగిలింది ఏకంగా ఒకేసారి ఐదో స్థానానికి దిగజారిపోయింది భారత జట్టు. మొత్తం మూడు మ్యాచ్లు ఆడిన భారత్ ఖాతాలో ఒక విజయం ఒక ఓటమి ఒక డ్రా ఉన్నాయి అని చెప్పాలి. దీంతో 44.44 పర్సంటేజ్ ఉండడంతో 50 పర్సంటేజ్ పాయింట్లు కలిగిన బంగ్లాదేశ్ తర్వాత స్థానంలో నిలిచింది. మరోవైపు దక్షిణాఫ్రికా 100, పాకిస్తాన్ 61.1, న్యూజిలాండ్ 50 పాయింట్లతో తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇదే లిస్టులో ఆస్ట్రేలియా 41.67 పాయింట్లతో ఆరో స్థానంలో ఉండటం గమనార్హం.

# తొలి వన్డేలో ఆసీస్ జయభేరి

ముంబైలోని వాంఖడేలో జరిగిన తొలి వన్డేలో ఆస్ట్రేలియా గెలుపొందింది. ఏకంగా ముగ్గురు బ్యాటర్లు హాఫ్ సెంచరీలతో కదం తొక్కడంతో 6 వికెట్ల తేడాతో హర్మన్‌ప్రీత్ సేనను ఓడించింది. భారత్ నిర్దేశించిన 283 పరుగుల లక్ష్య ఛేదనలో యువకెరటం ఫొబె లిచ్‌ఫీల్డ్(78), ఎలిసా పెర్రీ(75), ఆల్‌రౌండర్ తహ్లియా మెక్‌గ్రాత్(68) హాఫ్ సెంచరీలతో మెరిశారు. దాంతో, ఆసీస్ భారీ టార్గెట్‌ను 46.3 ఓవర్లలోనే ఛేదించింది. రికార్డుల పరంగా చూస్తే.. మహిళల క్రికెట్‌లో ఇది రెండో అత్యధిక ఛేదన కావడం విశేషం. భారీ ఛేదనలో ఆసీస్ తొలి ఓవర్లోనే ఒక వికెట్ కోల్పోయింది. రేణుకా సింగ్ ఓవర్లో ఓపెనర్ హేలీ(0) ఔటయ్యింది. కానీ, ఎలిసా పెర్రీ(11), ఫొబే లిచ్‌ఫీల్డ్(3) భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగి పైచేయి సాధించారు. వీళ్లు రెండో వికెట్‌కు 148 పరుగులు జోడించి మ్యాచ్‌ను మలుపు తిప్పారు. అనంతరం బెత్ మూనీ(42)తో కలిసి మెక్‌గ్రాత్ (68) జట్టును విజయం వైపు నడిపించింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో ఆసీస్ 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత



ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 282 పరుగులు బాదింది. టాపార్డర్ విఫలమైనప్పటికీ.. మిడిలార్డర్ బ్యాటర్లు జెమీమా రోడ్రిగ్స్(82), ఆల్‌రౌండర్ పూజా వస్త్రాకర్(62 నాటౌట్) అర్ధ శతకాలతో చెలరేగారు. ఓపెనర్ యస్తికా భాటియా(49) కూడా రాణించడంతో భారత్.. ఆసీస్‌కు భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. కంగారూ బౌలర్లలో అషే గార్డ్‌నర్, వరేహమ్ తలా రెండు వికెట్లు తీశారు.

## రిటైర్మెంట్ ప్రకటించారు..
# కానీ ఇప్పుడు రెచ్చిపోతున్నారు?

సాధారణంగా పెద్దలు ఎప్పుడూ సందర్భానుసారంగా కొన్ని కొన్ని సామెతలు మాట్లాడుకుంటూ ఉంటారు. అయితే ఇక ఇలాంటి సామెతలు ఏకంగా కొంతమంది విషయంలో నిజమేనేమో అని అనిపిస్తూ ఉంటుంది అని చెప్పాలి. అయితే ఇలా పెద్దలు ఎక్కువగా మాట్లాడుకునే సామెతల్లో ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అని సామెత కూడా ఒకటి. అయితే ఈ సామెతను ఒక్కొక్కరు ఒక్కో సందర్భంలో వాడుతూ ఉంటారు. దీని అర్థం దీపం ఆరిపోవడానికి సిద్ధంగా ఉంది అనుకుంటున్న సమయంలో మామూలుగా ఇచ్చిన వెలుగు కంటే కాస్త ఎక్కువ వెలుగు ఇస్తుంది అని అర్థం.అయితే ఇక ఇప్పుడు ఈ సామెత కొంతమంది క్రికెటర్లకు బాగా సరిపోతుంది అంటూ క్రికెట్ విశ్లేషకులు అందరూ కూడా అభిప్రాయపడుతూ ఉన్నారు అని చెప్పాలి. ఎందుకంటే ఆయా క్రికెటర్లు ఏకంగా రిటైర్మెంట్ ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నాము అంటూ అందరికీ ఒక స్పష్టత ఇచ్చి ఇక ఇప్పుడు తాము ఆడబోయే చివరి సిరీస్ లలో మాత్రం అదరగొడుతున్నారు. దీంతో ఇక ఇలా రిటైర్మెంట్ ప్రకటన చేసి క్రికెట్లో అదరగొడుతున్న ఆటగాళ్ల తీరు చూసి ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అనే సామెతను జోడి చేస్తున్నారు ఎంతోమంది క్రికెట్ విశ్లేషకులు. అయితే సాధారణంగా రిటైర్మెంట్ ఆలోచన చేసిన క్రికెటర్ ఆటలో పదును తగ్గి కాస్త ఇబ్బంది పడుతూ ఉంటారు కానీ ఇక్కడ రిటైర్మెంట్కు ముందు రెచ్చిపోయి ఆడటం ఇప్పటి ట్రెండ్గా మారింది. ఈ విషయాన్ని ఇటీవలే క్రికెట్ విశ్లేషకుడు సి వెంకటేష్ సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ పెట్టగా.. ఇది కాస్త వైరల్ గా మారిపోయింది అని చెప్పాలి. ఆరిపోయే దీపానికి వెలుగెక్కువ అనే ఒక సామెత ఉంది రిటైర్మెంట్ ప్రకటించి ఆఖరి సిరీస్ ఆడుతున్న ప్లేయర్లు ఈ సామెతకు సరిగ్గా సరిపోయే విధంగా రెచ్చిపోయి ఆడటం ఇప్పటి ట్రెండు. ఇటీవలి వన్డే వరల్డ్ కప్ లో డికాక్, పాకిస్తాన్తో జరుగుతున్న



మొదటి టెస్ట్ మ్యాచ్లో డేవిడ్ వార్నర్, ఇక ఇప్పుడు భారత, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్లో డీన్ ఎల్గర్ ఇలాగే ఆడుతున్నారు. వరల్డ్ కప్ కి ముందు రిటైర్మెంట్ ప్రకటన చేసిన డీకాక్ ఎలాంటి బ్యాటింగ్ విధ్వంసం కొనసాగించాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇక ఇప్పుడు రిటైర్మెంట్ కి ముందు వార్నర్, ఎల్గర్ కూడా ఇలాంటి ఆట తీరుతో ఆకట్టుకుంటున్నారు.

# రెండో టెస్టు పట్టుబిగిస్తోన్న ఆస్ట్రేలియా

మెల్బోర్న్: పాకిస్థాన్‌తో రెండో టెస్టులో కష్టాల్లో చిక్కుకున్న ఆస్ట్రేలియా కోలుకుని మ్యాచ్‌పై పట్టు సాధించే దిశగా సాగుతోంది. 54 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సొంతం చేసుకున్న ఆ జట్టు.. రెండో ఇన్నింగ్స్‌లో తడబడినా నిలబడింది. గురువారం, మూడోరోజు ఆట చివరికి కంగారూ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లకు 187 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ జట్టు 241 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆసీస్ ఒక దశలో 16 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ఖవాజా (0), వార్నర్ (6), లబుషేన్ (4), హెడ్ (0).. పాక్ పేసర్ల దెబ్బకు నిలవలేకపోయారు. ఈ స్థితిలో మిచెల్ మార్ష్ (96బీ 130 బంతుల్లో 13x4), స్టీవ్ స్మిత్ (50బీ 176 బంతుల్లో 3x4) జట్టును ఆదుకున్నారు. అయిదో వికెట్‌కు 153 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఆస్ట్రేలియాను మెరుగైన స్థితిలో నిలిపారు. దూకుడుగా ఆడి సెంచరీ చేసేలా కనిపించిన మిచెల్.. మైలురాయికి నాలుగు పరుగుల దూరంలో వెనుదిరిగాడు. ఆట ఆఖర్లో స్మిత్ నిష్క్రమించాడు. అలెక్స్ కేరీ (16) క్రీజులో ఉన్నాడు. షహీన్ అఫ్రిది (3/58), హంజా (3/27) రాణించారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 194/6తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన పాక్.. 264 పరుగులకు ఆలౌటైంది. జమాల్ (33 నాటౌట్), షహీన్ అఫ్రిది (21) రాణించారు. కంగారూ బౌలర్లలో కమిన్స్ (5/48), లైయన్ (4/73) ప్రత్యర్థిని కట్టడి చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 318 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా-పాకిస్తాన్ రెండో టెస్టు మూడోరోజు ఆటలో అనూహ్య సంఘటన జరిగింది. థర్డ్ అంపైర్ రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ మెల్‌బోర్న్ క్రికెట్



స్టేడియం లిఫ్ట్‌లో ఇరుక్కుపోయాడు. లంచ్ సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో విరామం ముగిసినా కొన్ని నిమిషాల పాటు ఆట మొదలవలేదు..

# భారత్‌పై దక్షిణాఫ్రికా జయకేతనం

సెంచూరియన్: ప్రత్యర్థి బ్యాటర్లు గంటల కొద్దీ క్రీజులో పాతుకుపోయి.. మంచినీళ్ల ప్రాయంలా పరుగులు రాబట్టిన చోట మన స్టార్లు కనీస పోరాటం కనబర్చలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో పిచ్ బౌలర్లకు సహకరించింది అని సర్దిచెప్పుకున్నా.. మంచి ఎండ కాసి బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపించిన సమయంలో రెండో ఇన్నింగ్స్‌లో మనవాళ్లు పూర్తిగా తేలిపోయారు. డగౌట్‌లో ఏదో ముఖ్యమైన పని ఉన్నట్లు ఒకరి వెంట ఒకరు పెవిలియన్‌కు వరుస కట్టారు. ఫలితంగా మూడు రోజుల్లో ముగిసిన బాక్సింగ్ డే టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో ఓడింది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా 1-0తో ఆధిక్యం సాధించగా.. తదుపరి మ్యాచ్‌లో భారత్ నెగ్గినా.. సిరీస్ చేతికి చిక్కదు. ఓవర్‌నైట్ స్కోరు 256/5తో గురువారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా 408 పరుగులకు ఆలౌటైంది. డీన్ ఎల్గర్ (185బీ 28 ఫోర్లు) భారీ సెంచరీతో కదంతొక్కగా.. మార్కో జాన్సెన్ (84 నాటౌటబీ 11 ఫోర్లు, ఒక సిక్సర్) అజేయ అర్ధశతకంతో రాణించాడు. భారత బౌలర్లలో బుమ్రా 4, సిరాజ్ రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. 131 పరుగులకు ఆలౌటైంది. మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ (76బీ 12 ఫోర్లు, ఒక సిక్సర్) ఒంటరి పోరాటం



చేయగా.. అతడితో పాటు శుభ్‌మన్ గిల్ (26బీ 6 ఫోర్లు) మాత్రమే రెండంకెల స్కోరు చేశాడు. కెప్టెన్ రోహిత్ (0) డకౌట్ కాగా.. యశస్వి జైస్వాల్ (5), శ్రేయస్ అయ్యర్ (6), కేఎల్ రాహుల్ (4), అశ్విన్ (0), శార్దూల్ ఠాకూర్ (2) విఫలమయ్యారు. సఫారీ బౌలర్లలో బర్గర్ 4, జాన్సన్ మూడు వికెట్లు పడగొట్టారు. ఎల్గర్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య వచ్చే నెల 3 నుంచి కేప్‌టౌన్‌లో రెండో టెస్టు జరగనుంది.

# అఫ్ఘానిస్తాన్ కెప్టెన్‌గా స్టార్ ఓపెనర్..

యూఏఈతో జరగనున్న టీ20 సిరీస్‌కు 18 మంది సభ్యులతో కూడిన తమ జట్టును ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ సిరీస్‌కు ఆఫ్ఘాన్ రెగ్యులర్ కెప్టెన్, స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ గాయం కారణంగా దూరమయ్యాడు. దీంతో అతడి స్థానంలో యువ ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్‌కు జట్టు పగ్గాలను ఆఫ్ఘాన్ సెలక్టర్లు అప్పగించారు. అదే విధంగా ఈ జట్టులో సీనియర్ పేసర్లు ఫజల్‌హక్ ఫరూకీ, నవీన్ ఉల్ హక్‌కు చోటు దక్కింది.

కాగా వీరిద్దరిపై ఆఫ్ఘాన్ క్రికెట్ బోర్డు విదేశీ లీగ్‌లలో రెండేళ్ల పాటు ఆడకూడకుండా నిషేధం విధించింది. అయితే వీరు ఆఫ్ఘాన్ సెంట్రల్ కాంట్రాక్టులను వదులుకున్నారని వార్తలు వినిపించాయి. కానీ వీరు ఫ్రాంచైజీ క్రికెట్ కంటే జాతీయ జట్టు తరపున ఆడేందుకు మొగ్గు చూపారు. ఈ క్రమంలోనే యూఏఈ సిరీస్‌కు సెలక్టర్లు వీరిద్దరిని ఎంపిక చేశారు. డిసెంబర్ 29 నుంచి షార్జా వేదికగా జరగనున్న తొలి టీ20తో మూడు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. మొత్తం మూడు మ్యాచ్‌లు షార్జా వేదికగానే జరగనున్నాయి. అఫ్గానిస్తాన్ టీ20



జట్టు: ఇబ్రహీం జద్రాన్ (కెప్టెన్), రహ్మనుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), మహ్మద్ ఇషాక్, హజ్రతుల్లా జజాయ్, సెదిఖుల్లా అటల్, రహమత్ షా, దర్విష్ రసూలీ, నజీబుల్లా జద్రాన్, మహ్మద్ నబీ, కరీం జనత్, అజ్మతుల్లా ఒమర్జాయ్, ఎఫ్ షరఫుద్దీనల్, ఎఫ్. అహ్మద్, నవీన్ ఉల్ హక్, నూర్ అహ్మద్, మహ్మద్ సలీమ్ మరియు కైస్ అహ్మద్..

# పాక్ పేసర్ డాన్సును కాపీ కొట్టిన అభిమానులు..

ఆస్ట్రేలియాతో జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టు లో పాకిస్తాన్ పోరాడుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 264 పరుగులకే కుప్పకూలినా.. అనంతరం కంగారూ బ్యాటింగ్ లైనప్‌ను పాక్ పేసర్లు కకావికలం చేశారు. స్పీడ్‌స్టర్ ఆఫ్రిది, మిర్ హంజా దెబ్బకు ఆసీస్ 6 వికెట్లు కోల్పోయింది. అయితే.. మెల్‌బోర్న్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో పాక్ పేసర్ హసన్ అలీ అభిమానులను మస్త్ ఎంటర్‌టైన్ చేశాడు. బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న అలీ స్ట్రెచింగ్, డాన్స్ స్టైలుతో వాళ్లను ఉత్సాహపరిచాడు. ఇంకేముంది.. అలీని ఫాలో అయిన ఫ్యాన్స్ అతడి మాదిరిగానే స్టాండ్స్‌లో డాన్స్ చేశారు. అలీతో పాటు అభిమానులు స్టెప్పులు వేయడం కెమెరాలో రికార్డయింది. అంతేకాదు మ్యాచ్ సమయంలో అలీ ఫ్యాన్స్‌కు ఆటోగ్రాఫ్‌లు ఇస్తూ సందడి చేశాడు. ఒక అభిమాని నుదుటిపై ఆటోగ్రాఫ్ ఇస్తున్న ఫొటో ఆన్‌లైన్‌లో వైరల్ అయింది. తొలి టెస్టులో భారీ తేడాతో గెలుపొందిన ఆస్ట్రేలియా బాక్సింగ్ డే టెస్ట్‌లో పట్టుబిగిస్తోంది. మూడో రోజు తొలి సెషన్‌లోనూ పాక్‌కు చుక్కలు చూపించిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లో తడబడినా తొలి టెస్టు




హీరో మిచెల్ మార్ష్(95), స్టీవ్ స్మిత్(50) హాఫ్ సెంచరీలతో కదం తొక్కడంతో కోలుకుంది. రోజు ఆట ముగిసే సరికి ఆసీస్ 6 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. ఫామ్‌లో ఉన్న స్మిత్ ఆట ముగుస్తుందనగా ఆఖరి బంతికి షాహీన్ అఫ్రిది బౌలింగ్‌లో ఔటయ్యాడు. మొత్తంగా ఈ టెస్టులో కంగారూ జట్టు 241 పరుగుల ఆధిక్యంలో ఉంది. అయితే.. నాలుగో రోజు తొలి సెషన్‌లో పాక్ పేసర్లను ఎదుర్కొని ఆసీస్ టెయిలెండర్లు ఎన్ని పరుగులు చేస్తారో చూడాలి.

# నీ బ్యాటే సమాధానం ఇచ్చింది: కైఫ్

దక్షిణాఫ్రికా పిచ్‌లపై ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి సెంచరీ చేయడం సులువైన విషయం కాదు. కానీ, భారత మిడిలార్డర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ మాత్రం ఆ ఘనత సాధించాడు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో కేఎల్ రాహుల్ (101) సెంచరీ చేసిన విషయం తెలిసిందే. జట్టు క్లిష్టపరిస్థితుల్లో అద్భుతమైన శతకం సాధించి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. గత వరల్డ్ కప్ ముంగిట వరకు అతడిని అనవసరంగా జట్టులో కొనసాగిస్తున్నారనే విమర్శలు వచ్చాయి. ఇప్పుడు వాటికి తన బ్యాటింగ్‌తోనే సమాధానం చెప్పినట్లు అయిందని భారత మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ వ్యాఖ్యానించాడు. కేఎల్ సెంచరీని అభినందిస్తూ కైఫ్ ఓ వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశాడు. "క్లిష్టమైన పిచ్‌పై.. క్లిష్టమైన పరిస్థితుల్లో బ్యాటింగ్ వచ్చి సెంచరీ చేయడం ఆషామాషీ వ్యవహారం కాదు. విదేశాల్లో ఇలాంటి ఇన్నింగ్స్ ఆడాలంటే ఎంతో ఓపిక, సహనం అవసరం. బంతి ఎప్పుడు ఎలా వస్తుందో అంచనా వేయడం చాలా కష్టం. దక్షిణాఫ్రికాతో తొలి టెస్టులో టీమ్ఇండియా కష్టాల్లో ఉన్నప్పుడు కేఎల్ రాహుల్ బ్యాటింగ్‌కు వచ్చాడు. క్రీజ్‌లో పాతుకుపోయి సెంచరీ



సాధించాడు. చరిత్రలో నిలిచిపోయే శతకం అది. కేఎల్.. ఇక నుంచి నువ్వు మాట్లాడటం ఆపేయ్. నీ బ్యాటే మాట్లాడుతుంది. భారత్ నుంచి మ్యాచ్ పూర్తిగా చేజారిపోయే సమయంలో ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం చిరస్మరణీయం. టెస్టు క్రికెట్‌కు అసలైన అర్థం ఇదే. కేఎల్ రాహుల్ అద్భుతం" అని కైఫ్ వ్యాఖ్యానించాడు.

# లాయర్స్ క్రికెట్ ప్రపంచకప్‌లో అన్వేష్‌రెడ్డి

కోరుట్ల రూరల్, డిసెంబర్ 28: జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం జోగిన్‌పల్లి గ్రామానికి చెందిన ఏనుగు అన్వేష్‌రెడ్డి లాయర్స్ క్రికెట్ ప్రపంచకప్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఈ నెల 28 నుంచి 6 వరకు కొలంబో (శ్రీలంక)లో జరిగే లాయర్స్ క్రికెట్ ప్రపంచ కప్‌లో



ఆడనున్నారు. ఈ ప్రపంచకప్ టోర్నీలో భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌తో పాటు కామన్వెల్త్ జట్లు తలపడనున్నట్లు అన్వేష్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ క్రికెట్ టీం వైస్ కెప్టెన్‌గా అన్వేష్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**